# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 156 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 27 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం

రేపటికి వాయుగుండంగా బలపడే అవకాశం

శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరిక

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన



ఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో మిగతా..2లో

## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

మంగళవారం గంటసేపు వాకింగ్‌కు

వెళ్లినట్లు చెప్పిన సీజేఐ

శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడి

వర్చువల్ మోడ్ విచారణకు అనుమతించాలని

సీనియర్ న్యాయవాది విజ్ఞప్తి

బార్ అసోసియేషన్ అంగీకరిస్తే

ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్న సీజేఐ



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని వాయు కాలుష్యంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం



★ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

★ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి

అమరావతి : సమస్య మూలాల నుంచి కేంద్రం సహకారం వరకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు.

# ఆడపిల్లల్లా ఏడవవద్దు,

# గాజులు తొడుక్కున్నావా అనడం మానుకోవాలి

### మహిళలను కించపరిచేలా విమర్శలు చేయడం తగదన్న సీఎం చంద్రబాబు

- శాసనసభలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ.. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు
- సోషల్ మీడియాలో మహిళల వ్యక్తిత్వ హననాన్ని అరికట్టాలని పిలుపు
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి



అమరావతి : సమాజంలో మహిళలను కించపరిచేలా, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సాగుతున్న ధోరణులకు అడ్డుకట్ట పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో హద్దులు లేకుండా కొందరు మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని, ఈ దుష్ప్రచారాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి నేటి ఆడపిల్లలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఆడపిల్లల్లా ఏడవవద్దు', 'గాజులు తొడుక్కున్నావా' వంటి అవమానకరమైన మాటలను సమాజం నుంచి పూర్తిగా తొలగించాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిగతా..2లో

## ఈ ఒక్కసారే కాదు - ప్రతి ఏటా విద్యార్థుల మాక్ అసెంబ్లీ



2లో..

- ప్రాథమిక హక్కులే కాదు ప్రాథమిక బాధ్యతలనూ తెలుసుకోవాలి
- మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు

అమరావతి : తల్లికి చెప్పుకోగలిగే నిర్ణయమే ప్రజాప్రతినిధులు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్? అన్నారు. మహిళలను కించపరిచే చర్యలు లేకుండా విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేశ్? శాసనసభలో చర్చలు వాస్తవాలతో సాగాలి గానీ ఫ్రస్టేషన్‌తో కాదని తేల్చిచెప్పారు.

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 'సంవిధాన్ సదన్' సెంట్రల్ హాల్‌లో ద్రౌపది ముర్ము ప్రసంగం



ఢిల్లీ : భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కీలక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారితో భారత రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. తెలుగు, ఒడియా, అస్సామీస్, కశ్మీరీ, బోడో, పంజాబీ, నేపాలీ, మరాఠీ, మళయాలం భాషల్లో ప్రచురించిన భారత రాజ్యాంగ గ్రంథం డిజిటల్ వర్షన్‌లను ఈ సందర్భంగా రాష్ట్రపతి విడుదల చేశారు. భారత్ కే సంవిధాన్ మే కళా ఔర్ కాలిగ్రఫీ శీర్షికతో ఒక స్మారక బుక్‌లెట్‌ను రిలీజ్ చేశారు.

### రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట

ప్రజల స్వాభిమానాన్ని కాపాడే మిగతా..2లో

## 41 మంది మావోయిస్టులు సరెండర్ అందులో హిడ్మా అనుచరులు!




పోలీసుల ఎదుట లొంగిపోయిన మొత్తం 41 మంది మావోయిస్టులు

ఢిల్లీ : ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. తాజాగా 12 మంది మహిళలు సహా మొత్తం 41 మంది మావోయిస్టులు బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 32 మంది నక్సల్స్‌పై కోటి 19లక్షల రూపాయల రివార్డు ఉంది. వీరిలో కొందరికి ఇటీవల మరణించిన మోస్ట్ వాంటెడ్? మావోయిస్టు మాద్వి హిడ్మాతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస విధానం నచ్చటం వల్లే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా..2లో

# కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం

### కర్ణాటకలో 'సీఎం' ఎవరనేది నేను, సోనియా, రాహుల్ గాంధీ నిర్ణయిస్తాం:



ఢిల్లీ : కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్? మధ్య ఉన్న టగ్?-ఆఫ్?-వార్? త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్?లను ఢిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### రంగంలోకి రాహుల్ గాంధీ

కర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్?-ఆఫ్?-వార్? కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్?కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్? మరోసారి ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం... మాగంటిపై కేసు వెనక్కి తీసుకున్నానని వెల్లడి



- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన నవీన్ యాదవ్
- నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ
- సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా టార్గెట్ చేశారని ఆవేదన
- ఉప ఎన్నికలో మద్దతిచ్చిన ఎంఐఎంకు కృతజ్ఞతలు తెలిపిన నవీన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో మిగతా..2లో

# ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్యశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశాం
- సాఫ్రాన్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో సీఎం




హైదరాబాద్: : హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది. ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక మిగతా..2లో

# బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్.. బుద్ధి మార్చుకోవాలని హితవు.!

- కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నేతలు అనవసరంగా బురద జల్లుతున్నారంటూ మంత్రి సీతక్క మండిపడ్డారు.
- తాము ఎంతో నాణ్యమైన చీరలు అందజేస్తున్నా..
- అవి బాగాలేవని ప్రజల్లో దుష్ప్రచారం కల్పించడం తగదన్నారు.



హైదరాబాద్, నవంబర్ 26: రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

గురువారం- 27 - నవంబర్- 2025

## మొదటి పేజీ తరువాయి

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది. ఆ తర్వాత 48 గంటల్లో ఇది మరింత బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో గురువారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో గంటకు 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు, మలక్కా జలసంధి సమీపంలో ఏర్పడిన 'సెన్యార్' అనే తుపాను ఇప్పటికే ఇండోనేషియా వద్ద తీరం దాటినట్లు అధికారులు తెలిపారు.

## ఢిల్లీ వాయు కాలుష్యంపై

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ఢిల్లీ కాలుష్యం వల్ల తాను కూడా ఇబ్బందిపడ్డానని తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం ఇటీవల నిత్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం తాను గంటసేపు వాకింగ్‌కు వెళ్లానని, ఆ సమయంలో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే కోర్టు ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల వాయు నాణ్యత సూచీలు దారుణంగా పడిపోయాయని, కాలుష్య తీవ్రత వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో 60 ఏళ్లకు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ వ్యాఖ్యలతో ఏకీభవించారు. అరవై ఏళ్ల వయస్సులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, తాను కూడా ఇబ్బందిపడుతున్నానని అన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని, వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది.

## కర్ణాటక సంక్షోభాన్ని నేను, సోనియా, రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం

ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహోళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

### 200 శాతం శివకుమారే సీఎం!

కర్ణాటక రామనగర్? ఎమ్మెల్యే ఇక్బాల్? హుస్సేన్ మంగళవారం? మాట్లాడుతూ, కాంగ్రెస్? చీఫ్? శివకుమార్? పట్ల సానుభూతితో ఉన్నారని, పైగా 100 మంది ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా ఇస్తున్నారని పేర్కొన్నారు. కనుక శివకుమార్? 200 శాతం కర్ణాటక ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

### డిసెంబరు 1లోపే సీఎం మార్పు!

కర్ణాటకలో సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు 1న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి హైకమాండ్ నాయకత్వ మార్పుపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. దీనిపై చర్చించేందుకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలు త్వరలోనే భేటీ అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి నెల వరకు యథాస్థితిని కొనసాగించాలని, మంత్రివర్గ విస్తరణ కోసం సిద్ధరామయ్య వర్గం పట్టుపడుతోంది. అయితే, డీకే శివకుమార్?కు సీఎం పదవి కట్టబెట్టాల్సిందనని ఆయన మద్దతుదారులు ఒత్తిడి చేస్తున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## 41 మంది మావోయిస్టులు సరెండర్

## అందులో హిడ్మా అనుచరులు!

లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో 39 మంది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందినవారు అని ఎస్పీ వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ సాయంగా 50 వేల రూపాయల చొప్పున అందించినట్లు చెప్పిన ఎస్పీ మిగతా మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. "మావోయిస్టులు వారి హింసాత్మక సిద్ధాంతాలను వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుణ మార్గెమ్? విధానం వల్ల భద్రతో పాటు గౌరవం పెరుగుతుంది. డీఆర్?జీ, నక్సల్ సెల్?, ఎస్?టీఎఫ్? సహా పలు కోబ్రా, సీఆర్?పీఎఫ్? బెటాలియన్లు మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించాయి. లొంగిపోయిన 41 మంది మావోయిస్టుల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, ధంతారీ-గరియాబంద్-నౌపాడ డివిజన్లకు చెందిన వారు ఉన్నారు. ఐదుగురు పీఎల్?జీఏ మొదటి బెటాలియన్ కమిటి సభ్యులు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు మిలిటరీ ప్లాటూన్? కమాండర్లు, ఒకరు డిప్యూటీ కమాండర్, ?ఆరుగురు మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, జనతా సర్కార్? అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు ఉన్నారు."

### జితేంద్ర కుమార్ యాదవ్, బీజాపూర్ జిల్లా ఎస్పీ

కాగా, మావోయిస్టులతో చర్చలు ఉండవని కేంద్ర హోంమంత్రి అమిత్?షా ఇప్పటికే స్పష్టం చేశారు. మావోయిస్టులు లొంగిపోవాలని, లేకుంటే 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఘాటుగా హెచ్చరించారు. దీనితో పోలీసులు మావోయిస్టుల ఏరివేత కొనసాగించారు. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమైనట్లు చెప్పారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారని సుందర్ రాజ్ పేర్కొన్నారు. కాగా 2013 నాటికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు 126 ఉండేవి. కానీ 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 18 జిల్లాలకు తగ్గిపోయింది. తాజాగా ఈ మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 3కి పడిపోయిందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది.

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్..

## బుద్ధి మార్చుకోవాలని హితవు.!

### కేటీఆర్, హరీశ్ రావులే టార్గెట్‌గా..

ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటంతో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు. చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం...

## మాగంటిపై కేసు వెనక్కి తీసుకున్నానని వెల్లడి

స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవం రోజున ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడం తన అదృష్టమని నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌పై తాను వేసిన కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. గోపీనాథ్ జీవించి ఉన్నా, లేకపోయినా నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిగి ఉండేదని, కేసు కోర్టులో విచారణ దశలో ఉండగానే ఆయన మరణించారని పేర్కొన్నారు. ఉప ఎన్నికలో తమకు మద్దతుగా నిలిచిన ఎంఐఎం పార్టీకి నవీన్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.

## సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం

### మొదటి పేజీ తరువాయి

తాను కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కేశనపల్లిలో కొబ్బరి రైతులతో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసి వెళ్లిపోయేందుకు తాను రాలేదని, సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరని అన్నారు. ఈ సందర్భంగా అధికారులను పవన్ సున్నితంగా హెచ్చరించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారులకు నివేదిక చదివి వినిపించారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యపై పూర్తి అవగాహన ఉండాలని ఇంకా శంకరగుప్తం డ్రెయిన్‌కు ఉన్న ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని అన్నారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టేశారని పవన్ కల్యాణ్ చెప్పారు.

సంక్రాంతి తర్వాత కోనసీమలో డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం: పవన్? కల్యాణ్?



"రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావిడి చేసి వెళ్లిపోయేందుకు నేను రాలేదు. సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తాం. వరాలు ఇవ్వడానికి నేను ముఖ్యమంత్రి స్థానంలో లేను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నా."- పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం రూ.375 కోట్లతో 25 వేల మినీ గోకులాలు: అనంతరం రాజోలు మండలం శివకోడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పల్లె పండుగ 2.0 పైలాన్ ఆవిష్కరించారు అనంతరం సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వైఎస్సార్సీపీ నాయకుల బూతులు, బుద్ధులు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరాలు చేసి తప్పించుకునే వారి పట్ల తాను గట్టిగా ఉంటానని హెచ్చరించారు. తన పార్టీ వారైనా నేరస్థులను బయటికి పంపించేందుకు ఎలాంటి దయ చూపనని పవన్ చెప్పారు. పల్లె పండుగ 2.0 ద్వారా రూ.6787 కోట్లతో 13,327 గ్రామపంచాయతీల్లో 52,382 అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు. 15 ఏళ్లు అండగా నిలవండి: నేటి యువత దేశం కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్న పవన్, కోనసీమ కొబ్బరి చెట్టును పెద్దకొడుగ్గా భావించినట్టే కూటమి ప్రభుత్వానికి 15 ఏళ్లపాటు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో పెడుతున్న విమర్శలు పోస్టులు తాను పరిశీలిస్తున్నానని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సమస్యను ప్రస్తావించాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని కానీ కూటమి ప్రభుత్వంలో సమస్యలు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం వచ్చిందని అన్నారు. కొబ్బరి తోటల రైతుల సమస్యలు విని వారి బాధ అర్థం చేసుకున్నానని తెలిపారు. గత ప్రభుత్వం మనకు అప్పులు మిగిల్చిందని వివరించారు. ఆవును గోమాతగా పూజిస్తాం. ఇన్నేళ్లలో గోకులాలు లేని పరిస్థితి ఉందని కానీ ఇప్పుడు రూ.375 కోట్లతో 25 వేల కొత్త మినీ గోకులాలు ఏర్పాటు చేస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సభ అనంతరం హెలికాప్టర్?లో పవన్ అమరావతికి బయలుదేరి వెళ్లారు.

## ఆడపిల్లల్లా ఏడవవద్దు, గాజులు తొడుక్కున్నావా అనడం మానుకోవాలి

### మొదటి పేజీ తరువాయి

బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' (మాక్ అసెంబ్లీ) కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేశారని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశానని, విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వారి ప్రగతికి తోడ్పడ్డానని వివరించారు.

### రాజ్యాంగ స్ఫూర్తితోనే సర్వతోముఖాభివృద్ధి

భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మన పౌరులకు అందించిన గొప్ప ఆయుధమని చంద్రబాబు కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఎన్నో అద్భుతాలు సాధ్యమయ్యాయన్నారు. "ఒకప్పుడు ఛాయ్ అమ్ముకున్న వ్యక్తి (నరేంద్ర మోదీ) ఈ దేశానికి ప్రధాని అయి దేశ దశ, దిశను మారుస్తున్నారంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. సాధారణ కుటుంబంలో పుట్టిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, భారతరత్నగా ఎదిగారు. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి అయ్యారు. అలాగే, ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యానంటే అది కూడా రాజ్యాంగం ఇచ్చిన అవకాశమే" అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ఇచ్చిందని, కొందరు హక్కుల కోసం పోరాడతారు కానీ బాధ్యతలను విస్మరిస్తారని అన్నారు. శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేయాలని, చట్టసభలకు వ్యక్తిగత కక్షల కోసం కాకుండా ప్రజాహితం కోసం రావాలని సూచించారు.

### విద్యార్థులే దేశ భవిష్యత్తు

మంచి, చెడులను విశ్లేషించుకునే శక్తి విద్యార్థులకు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సంక్షోభాలను చూసి భయపడకుండా వాటిని అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. తాను చిన్నప్పుడు లాంతరు వెలుగులో చదువుకుని, 1999లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చానని, ఇప్పుడు సొంతంగా ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే స్థాయికి చేరుకున్నామని గుర్తుచేశారు. విద్యార్థుల్లో విలువలు పెంపొందించాలనే లక్ష్యంతోనే



చాగంటి కోటేశ్వరరావు వంటి వారిని నియమించామని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, త్వరలోనే అగ్రగామిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' లక్ష్యాలను కలిసికట్టుగా సాధిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులతో కలిసి 'కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

### మొదటి పేజీ తరువాయి

ఎన్నో హక్కులను దేశ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాజ్యాంగమే మార్గదర్శి అని ఆమె స్పష్టం చేశారు. శాసనాల్లో ఎన్ని మార్పులు చేసినా రాజ్యాంగానికి లోబడి ఉన్నామన్నారు. రాజ్యాంగంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని, అందులో భాగంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకొచ్చినట్లు రాష్ట్రపతి చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని, ఆర్థిక ఏకీకరణలో భాగంగా జీఎస్టీ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు.

### జాతీయతావాదం దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం

వలసవాద మనస్తత్వాన్ని త్యజించి, జాతీయతావాద ఆలోచనా వైఖరి దిశగా పౌరులను నడిపే గొప్ప గ్రంథం రాజ్యాంగం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మహిళలు, యువత, ఎస్సీలు, ఎస్టీలు, రైతులు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఇటీవలి కాలంలో 25 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖ నుంచి బయటికి తీసుకురావడం అనేది భారతదేశ గొప్ప విజయమని ఆమె కొనియాడారు.

ఇదే రోజున, ఇదే భవనంలో రాజ్యాంగాన్ని ఆమోదించారు

"1949 సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున (నవంబరు 26), ఇదే భవనం(రాజ్యాంగ సభ సెంట్రల్ హాల్) వేదికగా భారత ప్రజలు రాజ్యాంగాన్ని ఆమోదించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, కొంతకాలం పాటు తాత్కాలిక పార్లమెంటుగానూ రాజ్యాంగ సభ సేవలు అందించింది. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వ్యవహరించారు. ఆయనే మన రాజ్యాంగ ప్రధాన రూపకర్త. ఈ గొప్ప చారిత్రక సందర్భం వేళ మీ అందరి నడుమ ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. దేశ ప్రజల వ్యక్తిగత, ప్రజాస్వామిక హక్కులకు సదా రక్షణ లభించాలని భారత రాజ్యాంగ రూపకర్తలు కోరుకున్నారు" అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

భారత్ ఎప్పటికీ ఒక్కటే అని రాజ్యాంగం నిరూపించింది : ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్

"ప్రవేశిక భారత రాజ్యాంగానికి ఆత్మ లాంటిది. భారత్ ఒక్కటే, సదా అది ఒక్కటిగానే ఉంటుందని రాజ్యాంగ ప్రవేశిక నిరూపించింది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత పౌరులంతా కలిసి పనిచేయాలి. ప్రజా ప్రతినిధులంతా ప్రజల సముచిత కోరికలు, డిమాండ్లను సాధించేందుకు కృషి చేయాలి. ఆ దిశగానే వారు అసెంబ్లీలు, పార్లమెంటులలో చర్చలు జరపాలి. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమూ గొప్పదిగా ఎదగలేదు. మనమంతా మన పాత్రలను, బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేకమైన రోజున నేను మన రాజ్యాంగానికి ప్రణామాన్ని సమర్పిస్తున్నాను. రాజ్యాంగం బోధించిన విలువలకు కట్టుబడి నడుచుకుంటామని మనమంతా ప్రతిన బూనుదాం. సులభతరమైన జీఎస్టీ వ్యవస్థ వల్ల వన్ నేషన్ వన్ ట్యాక్స్ విధానం అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల వ్యాపారాలు చేయడం ఈజీగా మారింది. ప్రజల అభ్యున్నతికి మార్గం సుగమం అయింది. సామాజిక న్యాయం, బలహీనవర్గాల ఆర్థిక సాధికారతకు రాజ్యాంగం ప్రాధాన్యత ఇచ్చింది" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో ఉప రాష్ట్రపతి సీపీ రాధాక్రిష్ణన్ ప్రసంగించారు.

రాజ్యాంగాన్ని అనుసరిస్తే 2047కల్లా వికసిత్ భారత్ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

"రాజ్యాంగాన్ని, దాని సందేశాన్ని దేశ ప్రజలంతా అనుసరిస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుంది. ఇందుకోసం వికసిత భారత్ అనేది మనందరి ఏకైక లక్ష్యంగా మారాలి. రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను మనం పాటిస్తేనే, వాటికి అనుగుణంగా నడుచుకుంటేనే వికసిత భారత్‌ను సాధించగలం. అభివృద్ధి, న్యాయం, ఐక్యత, స్నేహభావం, మానవత్వం అనే అంశాల సమాహారంగా ఉండే వికసిత భారత్‌ను సాకారం చేద్దాం. ఈ పవిత్రమైన సంవిధాన్ సదన్‌లోనే భారత రాజ్యాంగ రచన జరిగింది. ఇందులోనే మన రాజ్యాంగానికి 1949 నవంబరు 26న ఆమోదముద్ర లభించింది. దేశ ప్రజల ఆశయాలు ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని రచించారు" అని సంవిధాన్ సదన్‌లోని సెంట్రల్ హాల్‌లో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రసంగించారు.

## ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది

### మొదటి పేజీ తరువాయి

గన్న సఫ్రాన్ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోంది : సీఎం రేవంత్ రెడ్డి

"భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుంది" -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి సాఫ్రాన్ సంస్థకు




ధన్యవాదాలు : సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు. "ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఈ కొత్త ఫెసిలిటీ తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన మైలురాయి. ఏరోస్పేస్, రక్షణ రంగంలో హైదరాబాద్ భారత్‌కు మేజర్ హబ్‌గా ఉంది. మా వద్ద 25 అతిపెద్ద అంతర్జాతీయ సంస్థలు, 1500 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. మా ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈ విధానం దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయి. అత్యంత సంక్లిష్టమైన, కచ్చితమైన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు తెలంగాణ ప్రథమ ఎంపికగా ఉంది. సాఫ్రాన్ వంటి భాగస్వాములకు తెలంగాణ మద్దతు కొనసాగిస్తుంది. ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పిస్తుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫెల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే 88 ఇంజిన్ల కోసం ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం జీఎంఆర్ ఏరోపార్క్‌లోనే ఏర్పాటు చేసే ప్రత్యేక ఫెసిలిటీ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు భూమిపూజ చేశారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీ 2026లో అందుబాటులోకి రానుంది. ఏటా 300 లీప్ ఇంజిన్లకు సేవలందించే ఈ ఫెసిలిటీ 2035 నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. ఈ ఫెసిలిటీ ద్వారా వెయ్యి మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లకు ఉపాధి లభించనుంది. ఈ కొత్త ఫెసిలిటీలో స్వదేశీ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వల వినియోగం తగ్గటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఈ ఫెసిలిటీ ద్వారా భారతదేశం ప్రపంచ విమానయానానికి హబ్‌గా మారనుంది.

## ఈ ఒక్కసారే కాదు - ప్రతి ఏటా విద్యార్థుల మాక్ అసెంబ్లీ

### మొదటి పేజీ తరువాయి

ఆవేశాలు, ఎమోషన్లు నియంత్రించుకుంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమన్నారు. మాక్ అసెంబ్లీని ఈ ఒక్కసారికే పరిమితం చేయకుండా ఏటా కొనసాగిస్తామన్నారు. మాక్ అసెంబ్లీకి 7 లక్షల మంది విద్యార్థులు పోటీ పడి ఇక్కడి వరకూ రావటం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్? హర్షం వ్యక్తం చేశారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 175 నియోజకవర్గాల విద్యార్థులు ఇక్కడ పాల్గొన్నారని వెల్లడించారు. కార్యక్రమం నిర్వహణకు తెరవెనుక ఎంతో కష్టపడ్డామని తెలిపారు. తాను స్కూల్?కి వెళ్లేటప్పుడు మాక్ అసెంబ్లీ ఉండి ఉంటే అప్పుడే అసెంబ్లీ విధానాలు తెలుసుకునే అవకాశం కలిగేదన్నారు. తనకు దక్కని అవకాశం నేటి విద్యార్థులకు దక్కటం శుభపరిణామమని చెప్పారు. విద్యాశాఖ రూపొందించిన 'బాలల రాజ్యాంగం' పుస్తకాన్ని ప్రతీ విద్యార్థి చదవాలని కోరారు.

### ఏటా విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తాం: మంత్రి నారా లోకేశ్

విద్యార్థుల ప్రతీ విజయంలో తల్లిదండ్రుల కష్టం-కృషి ఎంతో ఉందన్నారు. అందరం కలసికట్టుగా వికసిత్ భారత్ నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఎంతమంది రాజకీయ నాయకులవుతారు అని లోకేశ్? అడిగిన ప్రశ్నకు కేవలం ఆరుగురు విద్యార్థులు మాత్రమే చేతులెత్తారు. రాజకీయం ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని లోకేశ్? విద్యార్థులకు సూచించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని ఆకాంక్షించారు.

### అమరావతిలో మాక్? అసెంబ్లీ

### - నాయకుల్లా అదరగొట్టిన విద్యార్థులు

'ప్రాథమిక హక్కులే కాదు, ప్రాథమిక బాధ్యతలనూ తెలుసుకోవాలి. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా బాగా మాట్లాడారు. ఏటా విద్యార్థులతో ఇలాంటి మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తాం. చాగంటికి కేబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా నియమించాం. నైతిక విలువలపై ఇటీవల చాగంటితో సమావేశం నిర్వహించాం. ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు బాగా ఆలోచించి తీసుకోవాలి. పెట్రోల్, ఫోన్, రవాణా ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందంటే చాగంటి వద్దన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించాం. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలి. మహిళలను కించపరిచేలా మాట్లాడితే వెంటనే అడ్డుకోవాలి. మహిళలను గౌరవించడం పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పాలి. పాఠ్యపుస్తకాల్లోనే కాదు అమలు చేయడం ముఖ్యం.' - మంత్రి నారా లోకేశ్? 45 వేల పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం: ఈ రోజు నిర్వహించిన మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి, స్పీకర్‌గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు.

# సంపాదకీయం

## నిరుద్యోగ యువతీ, యువకులు మెగా జాబ్ మేళా ని సద్వినియోగ పరుచుకోవాలి:





ధర్మవరం, **కదిలించే వార్త, నవంబర్ 26** : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ యువతీ యువకులు వారి తల్లిదండ్రుల పై ఆధారపడకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొంది వారి కాళ్లపై వారు నిలబడాలని తెలియజేశారు. త్వరలో సంస్కృతి ఫౌండేషన్ ద్వారా దాదాపు 150 బహుళ జాతీయ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉపాధి కల్పించడంలో ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ జాబ్ మేళా కు సుమారు 193 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 81 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిక్రిష్ణ , కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సురేష్ బాబు, స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది, మరియు కళాశాల సిబ్బంది హజరయ్యారు.

బండ్ల హరికృష్ణ
జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థజిల్లా అధికారి
సత్య సాయి జిల్లా.

## రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రతి పౌరుడూ భాగస్వాములై ముందుకు సాగాలి: జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించిన 'రాజ్యాంగ దినోత్సవ' వేడుకలు





పుట్టపర్తి, **కదిలించే వార్త, నవంబర్ 26** : దేశ రాజ్యాంగ స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ రోజు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు.. గురువారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా జరిగినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ గారి నేతృత్వంలో అందరూ కలిసి రాజ్యాంగ పీఠిక (%ఖతీముఎఎశ్రీవ%) పఠనం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "భారత రాజ్యాంగం మన ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలను నిర్దేశించడమే కాకుండా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడే మహత్తర పత్రం" అని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు, రాజ్యాంగ రూపకల్పనలోని మహత్తు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు నిబద్ధతతో పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్ష%-%అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

"రైతన్న మీకోసం" కార్యక్రమంలో పాల్గొన్న జేసీ



పుట్టపర్తి జిల్లా ధర్మవరం మండలం, పోతుకుంట గ్రామంక **దిలించే వార్త, నవంబర్ 26** : రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అమలు చేస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ధర్మవరం మండలం పోతుకుంట గ్రామాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు.

### ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ

ప్రభుత్వం రైతు కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని పంచసూత్రాల అమలు, పంటల సంరక్షణ, విత్తన, ఎరువుల సరఫరా, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాల ద్వారా సమగ్ర సాగు సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, ఆయా సమస్యలకు తక్షణ పరిష్కారాలు, సాంకేతిక సూచనలు, శాఖల అనుసంధానం గురించి అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే రైతులకు నూతన వ్యవసాయ సాంకేతికతలు, ప్రకృతి వ్యవసాయం, పంట బీమా, నీటి నిర్వహణపై అవగాహన కల్పించారు. జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని జాయింట్ కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ శుభదాస్, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, ఆదర్శ రైతులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మౌనగిరి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం

ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు, నిర్వాహకులు

8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు మండలం, **కదిలించే వార్త, నవంబర్ 26** : రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో... దక్షిణ భారత దేశంలోనే ఎత్తయిన (39అడుగులు) ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో మంగళవారం రోజు 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు నిర్వాహకులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సునీత ఇతర కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఎప్పటికీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం పై ఆమె నిర్వాహకులను అభినందించారు.



# మాటలు ఘనం... ఆచరణలో విఫలం!




ఇటీవల బ్రెజిల్‌లోని బెలెంలో భారీ అంచనాల నడుమ కాప్-30 సదస్సు జరిగింది. వాతావరణ మార్పుల నిరోధానికి ఉద్దేశించిన యూఎన్ఎఫ్‌సీసీసీ ఛత్రం కింద సభ్యదేశాలు జరుపుకొన్న 30వ మహా సదస్సు ఇది. మూలవాసులు, ఉష్ణమండల అరణ్యాల రక్షణపై ఆతిథ్య దేశం బ్రెజిల్ చూపిన నిబద్ధత కారణంగా 'ఫారెస్ట్ కాప్'గా ఈ సదస్సుకు పేరొచ్చింది. వాతావరణ మార్పుల నిరోధంపై ప్రపంచ దేశాలు చేసిన భీషణ ప్రతిజ్ఞలు బెలెంలో కార్యరూపం ధరిస్తాయనే ఆశలు చివరికి తేలిపోయాయి. వాతావరణ మార్పుల నిరోధానికి ప్రతి దేశం ప్రణాళికలు ప్రకటిస్తుందనీ, పాత ప్రణాళికను అమలు చేస్తుందనీ, సంపన్న దేశాలు ఇచ్చే వందల కోట్ల డాలర్ల నిధులతో వర్ధమాన దేశాలు హరిత ఇంధనాలకు మారతాయనీ కాప్-30 మొదలవడానికి ముందు ఆశలూ అంచనాలు వినవచ్చాయి. ప్రకృతి సంరక్షణ, మూలవాసులకు భూమి హక్కులు, వాతావరణ మార్పుల నుంచి పంటలను రక్షించుకుని ఆహార భద్రత సాధనకు పకడ్బందీ కార్యాచరణ పథకాలు బెలెంలో రూపుదిద్దుకుంటాయనే ఆశాభావమూ వ్యక్తమైంది. కానీ, ఆశలూ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడంలో, మాటలను చేతల్లో చూపడంలో కాప్-30 సదస్సు ముందడుగు వేయలేకపోయింది.

### 'చమురు' దేశాల ప్రతిఘటన

వాతావరణ మార్పుల నిరోధానికి పౌర సమాజం, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు కలిసికట్టుగా కృషి చేయాలి. టుపీ తెగవారి భాషలో ఇలాంటి సమైక్య కార్యాచరణను 'మోటిరో' అంటారు. ఈ నేపథ్యంలోనే కాప్-30 సదస్సు అంతర్జాతీయ మోటిరోకు పిలుపిచ్చింది. వాతావరణ మార్పులను నిరోధించడమనేది ప్రసంగాలు, సంప్రదింపుల దశ నుంచి అంతర్జాతీయ, సామాజిక కార్యాచరణ దశకు మారాలన్నది ఈ నినాద సారాంశం. తదనుగుణంగా అడవులు, ఆదివాసుల ప్రయోజనాల రక్షణకు 2500 కోట్ల డాలర్ల ఉష్ణమండల అరణ్య రక్షణ నిధిని బ్రెజిల్ ప్రతిపాదించింది. దీనికి ఇంతవరకు 660 కోట్ల డాలర్ల విరాళాలే వచ్చినా, శుభారంభంగానే పరిగణించాలి. అడవుల రక్షణలో పురోగతి సాధించే దేశాలకు ఈ మహానిధి నుంచి నిధులు ఇస్తారు. బ్రెజిల్ తన భూభాగంలో వెయ్యి చదరపు మైళ్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతాలను కొత్తగా పది ఆదివాసీ గ్రూపులకు కేటాయించింది. వాతావరణ, ప్రకృతి సంరక్షణ కోసం ఉద్దేశించిన నిధుల్లో అయిదో వంతును ఆదివాసీ అటవీ సంరక్షకులకు కేటాయించాలని ప్రతిపాదించింది. కాప్ చరిత్రలో మొదటిసారిగా వాతావరణ మార్పుల నిరోధ కృషిలో మానవ, కార్మిక, ఆదివాసీల హక్కులను గుర్తించిన ప్రత్యేకతను బెలెం కార్యాచరణ పథకం సొంతం చేసుకుంది. లింగ సమానత్వం, మహిళా సాధికారత, యువజన భాగస్వామ్యంతో అందరూ కలిసికట్టుగా వాతావరణ మార్పులను ఎదుర్కోవాలని ఈ పథకం పిలుపిస్తోంది. వాతావరణ మార్పులకు మూలకారణమైన బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలకు స్వస్తిచెప్పి పునరుత్పాదక ఇంధనాలకు మారడానికి వాస్తవిక రోడ్ మ్యాప్‌ను అందించడంలో మాత్రం బెలెం సభ విఫలమైంది. ఈ వైఫల్యం వెనక చమురు పరిశ్రమ పైరవీలు ఉన్నాయనేది నిర్వివాదాంశం. ఒకవైపు సౌర, పవన, హరిత హైడ్రోజన్ విద్యుదుత్పాదన వ్యయం తగ్గుతున్నా... ప్రపంచం ఇప్పటికీ శిలాజ ఇంధనాలపైనే ఆధారపడే పరిస్థితిని మార్చడానికి పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరి. దీన్ని కాప్-30 తుది తీర్మానంలోనే పొందుపరచాల్సింది. కానీ, చమురు ఉత్పత్తి చేసే సౌదీ అరేబియా, చమురును అధికంగా వినియోగించే చైనా వంటి దేశాల ప్రతిఘటనతో సాధ్యపడలేదు. కాప్ సదస్సులలో చర్చోపచర్చలు జరిపి, తీర్మానాలు చేస్తే సరిపోదు. వాతావరణ మార్పుల నిరోధానికి నడుం బిగించాలి. భవిష్యత్తులో జరిగే కాప్ సదస్సులైనా ఈ విషయంలో ముందడుగు వేస్తాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిని అధిగమించడానికి ఐరాస పరిధికి వెలుపల సొంతంగా రోడ్ మ్యాప్‌ను రూపొందించి అమలు చేస్తామని బ్రెజిల్ ప్రకటించింది. ఇది తదుపరి కాప్ సభలు, జీ20 సమావేశాల్లో చర్చించడానికి ముసాయిదా పత్రంగా ఉపయోగపడుతుంది. ప్రపంచ దేశాలు తమవంతు ఉద్గారాలను తగ్గించకపోతే దానికి మూల్యం చెల్లించుకునేలా చూడాలని అంతర్జాతీయ న్యాయస్థానం కూడా ఇటీవల అభిప్రాయపడింది. బెలెం సభలో ఈ అంశాన్ని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఐరాస వేదికగా వాతావరణ మార్పుల నిరోధానికి పకడ్బందీగా కృషి జరుగుతుందనే ఆశలు సన్నగిల్లుతున్నాయి.

### కనపడని పురోగతి

ప్రధాన దేశాలు చమురు ఉత్పత్తి, వినియోగాలను వదిలించుకోలేకపోవడం వల్లే సమితి ఆధ్వర్యంలో జరిగే చర్చలు, సభలు పురోగతి సాధించలేకపోతున్నాయి. దీంతో పౌర సమాజమే కార్యాచరణకు ఉపక్రమిస్తోంది. నవంబరు 15న ప్రపంచంలోని 60 నగరాల్లో పౌర సంఘాలు వాతావరణ మార్పుల నిరోధానికి అంతర్జాతీయ కార్యాచరణ దినాన్ని పాటించాయి. బెలెంలో ఆదివాసీ గ్రూపులు, పౌర సంఘాలు శిలాజ ఇంధనాలకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపాయి. గతంలో కాప్ సదస్సుల సందర్భంగా పౌర సంఘాల ప్రదర్శనలకు అనుమతి ఇచ్చేవారు కాదు. బ్రెజిల్ ప్రభుత్వం ఆ స్వేచ్ఛను కల్పించింది. ఏదిఏమైనా ప్రభుత్వాలు గట్టిగా పూనుకోనిదే నిజమైన పురోగతి సాధ్యం కాదు. భూగోళ ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్ దగ్గర పట్టి నిలపాలని పారిస్ వాతావరణ సభ తీర్మానించిన సంగతి తెలిసిందే. ఈ లక్ష్య సాధనకు తమవంతుగా ఎంతమేరకు ఉద్గారాలు తగ్గించేదీ ప్రపంచ దేశాలు ప్రకటించాలి. వీటిని జాతీయ స్వచ్ఛంద కోటాలుగా లేదా ఎన్‌డీసీలుగా వ్యవహరిస్తున్నారు. బెలెం సదస్సులో 120 దేశాలు గతంలో ప్రకటించిన ఎన్‌డీసీలకన్నా ఎక్కువ ఉద్గారాలు తగ్గిస్తామని ప్రకటించాయి. సమష్టి కార్యాచరణలో మాత్రం బెలెం సదస్సు పురోగతి చూపలేకపోయింది. వర్ధమాన దేశాలకు ఉద్గారాల నిరోధం, పునరుత్పాదక ఇంధన వినియోగంలో హెచ్చు నిధులు ఇవ్వాలనీ, అవి ప్రధానంగా సంపన్న దేశాల నుంచే అందాలని భారత్ డిమాండ్ చేసింది. వాతావరణ మార్పుల నిరోధానికి ప్రభుత్వాలు, వాణిజ్య సంస్థలు, ప్రజా సంఘాలు ఉమ్మడిగా కృషి చేస్తేనే ఆశించిన లక్ష్యాలను అందుకోగలుగుతామని బెలెంలో మళ్లీ నిరూపితమైంది.

# కొరియన్ స్టీఫెన్ హాకింగ్!

ఇంగ్లాండ్‌కి చెందిన భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మనకి తెలుసు. అచ్చం అలాగే చక్రాల కుర్చీలో ఉండి శాస్త్రవేత్తగా రాణిస్తున్నారు దక్షిణ కొరియాకు చెందిన లీ సాంగ్ మూక్. ఎంఐటీలో పీహెచ్‌డీ చేసి, ఇంగ్లాండ్‌లో పోస్ట్ డాక్టొరల్ రీసెర్చ్ చేసిన మూక్ సియోల్ నేషనల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన మెరైన్ జియాలజిస్టు, కంప్యుటేషనల్ సైంటిస్టు కూడా. సముద్రం అడుగున టెక్టానిక్ ప్లేట్లు, భూకంపాలు, అగ్నిపర్వతాలు తదితర అంశాల మీద ఆయన పరిశోధనలు చేశారు. ఇష్టమైన రంగంలో పరిశోధనలతో జీవితం హాయిగా సాగిపోతున్నవేళ, నలభై నాలుగో ఏట కాలిఫోర్నియాలో మూక్ పెద్ద కారు ప్రమాదానికి గురయ్యారు. రెండు రోజులు కోమాలో ఉండి బయటపడ్డాక చూస్తే మెడనుంచి కిందికి శరీరమంతా చచ్చుబడిపోయింది. ప్రమాదానికి ముందు... తరవాత తన జీవితమూ, జీవితం పట్ల తన దృక్పథమూ ఎలా మారిపోయాయో ఆయనే ఇలా చెబుతారు... 'అసలు చనిపోతాననే అనుకున్నాను. కానీ అదృష్టవశాత్తూ బతికి బయటపడ్డాను. ఇంత తీవ్రమైన వైకల్యంతో బతకడం అవసరమా అనుకోలేదు, మరణం అంచుల దాకా వెళ్లి మళ్లీ బతికానంటే ఈ జీవితానికి ఏదో ప్రయోజనం ఉండాలనిపించింది. సాధారణంగా ఎవరైనా ఇలాంటి పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు కుంగిపోతారు. దేవుడి మీద భారం వేస్తారు. నేను శాస్త్రవేత్తను. పరిస్థితిని అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా నన్ను నేను మలచుకున్నాను. త్వరగా కోలుకునేందుకు ప్రయత్నించాను. ప్రమాదం అమెరికాలో కాకుండా దక్షిణ కొరియాలో జరిగి ఉంటే ఇంత త్వరగా కోలుకునేవాణ్నే కాదు. నాలాంటి వారికి సాయపడే టెక్నాలజీ అమెరికాలో అందుబాటులో ఉన్నంత ఇక్కడ లేదు. దాని సాయంతో సాధ్యమైనంత త్వరగా పని విషయంలో సాధారణ స్థితికి రాగలిగాను. కోలుకుని తిరిగి పనిచేయాలన్న నా ఆలోచనని మావాళ్లు అసంభవం అన్నట్లే చూశారు. నా ఆలోచన వేరు. నాలాంటి వాళ్లు ఎందరో ఉన్నారు. కానీ



అందుబాటులో ఉన్న వసతులేవీ తెలియక వారు జీవితాలను నిస్సారంగా గడుపుతున్నారు. వారందరికీ ప్రేరణనివ్వాలి. నైతికంగానూ సాంకేతికంగానూ అండగా నిలవాలన్నది నా ఆశయం' అనే మూక్ ఆ విషయంలో విజయం సాధించారు. ప్రొఫెసర్‌గా తన ఉద్యోగాన్ని కొనసాగిస్తూనే మూక్ పరిశోధనలూ చేస్తున్నారు. పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు పొందారు. కొరియాలో దివ్యాంగులు లాయర్లుగానో, సంఘసేవకులుగానో మారుతున్నారు తప్ప సైన్సు, ఇంజినీరింగ్ రంగాలవైపు పెద్దగా రారు. అందుకే ఆయన 'రియలైజింగ్ అవర్ పొటెన్షియల్ ఇన్ సైన్స్-రోపోస్' అనే ప్రాజెక్టు ప్రారంభించారు. దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి వాళ్లను సైంటిస్టులుగా, ఇంజినీర్లుగా తీర్చిదిద్దడం దీని ఉద్దేశం. వాళ్ల కుటుంబాలకు భారం కాకుండా స్వతంత్రంగా జీవించేందుకు కావాల్సిన సాంకేతిక పరికరాలనూ అందిస్తారు. వాటి సాయంతో చదువుకుని లాయర్ అయిన ఒకరి కథని మూక్ రాయగా ఒక పేపరు ప్రచురించింది. అది చూసిన ప్రభుత్వ అధికారి ఒకరు దివ్యాంగుల కోసం ఒక జాతీయ కార్యక్రమాన్ని రూపొందించాల్సిందిగా మూక్‌ను కోరడం విశేషం. అలా తన ఆశయసాధనలో కృతకృత్యులయ్యారు ఈ కొరియన్ స్టీఫెన్ హాకింగ్.

# భూముల పందేరం

ప్రభుత్వ భూములకు సర్కారు ధర్మకర్త మాత్రమే. ఈ భూములను కంటికి రెప్పలా కాపాడాలి. ప్రజాప్రయోజనానికే వినియోగించాలి. వాటిని తెగనమ్ముకొని సొమ్ము చేసుకునే రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాకూడదు ప్రభుత్వం. కానీ, పారిశ్రామికవాడల్లోని భూముల వినియోగ మార్పిడి విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం అదే చేస్తున్నది. పరిశ్రమలు పెట్టి పదిమందికి ఉపాధి కల్పిస్తారనే ఉద్దేశంతో ఇదివరకటి ప్రభుత్వాలు తక్కువ ధరకు, ఇతర రాయితీలు, మౌలిక సౌకర్యాలు కల్పించి కేటాయించిన స్థలాలను వినియోగ మార్పిడి పేరిట రియల్ ఎస్టేట్ అంగడి సరుకుగా మార్చుకునే కుతంత్రానికి తెరతీస్తున్నది 'స్కామ్'గ్రెస్. అడ్డికి పావుశేరు లెక్క అస్మదీయులకు పందేరం చేసేందుకు వీలుకల్పిస్తున్నది సర్కార్. ఇందుకు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీని (హెచ్‌ఐఎల్‌టీపీ) తీసుకువచ్చింది. దీనికింద హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను మల్టీపర్పస్ యూజ్ జోన్లుగా మారుస్తూ జీవో నం.27 జారీచేసింది. నాచారం, చర్లపల్లి, మల్లాపూర్, మౌలాలి, పటాన్‌చెరు, పాశమైలారం తదితర పారిశ్రామికవాడల్లోని విలువైన భూములను గోల్‌మాల్ చేసేందుకు సమకట్టింది. ఆయా ప్రాంతాల్లో భూముల విలువ బహిరంగ మార్కెట్‌లో ఎకరా రూ.40-50 కోట్లు ఉండొచ్చని అంచనా. ఈ లెక్క ప్రకారం రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణం జరుగుతున్నట్టు ప్రతిపక్షాలు ఆరోపించడం గమనార్హం. ప్రజల ప్రయోజనాల కోసమని ప్రభుత్వాలు కొన్నిసార్లు పరిశ్రమలకు, సంస్థలకు భూములు కేటాయిస్తాయి. ఇలా కేటాయించిన భూములను నిర్దేశిత అవసరాలకే వినియోగించాలని షరతు కూడా విధిస్తాయి. ఈ కేటాయింపుల ద్వారా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రజలకు ఎంతో కొంత మేలు జరుగుతుందనేది దీని వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. కానీ, నిర్దేశిత ప్రజా ప్రయోజనాలకు భూములను వినియోగించడం జరగనప్పుడు సదరు భూములను తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఎప్పుడూ ఉంటుంది. అయితే, అటు పెట్టుబడులు పెట్టి, మౌలిక నిర్మాణాలు జరిపిన పారిశ్రామికవేత్తలు నష్టపోరాదని, అదే సమయంలో ప్రజాప్రయోజనాలకు భంగం కలగరాదని ప్రభుత్వాలు మధ్యేమార్గాన్ని రూపొందించుకుంటాయి. ఇవి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ఉండొ చ్చు. ఉద్దేశించిన అవసరాల మేరకు ఉపయోగించని భూముల్లో సగం క్రమబద్ధీకరించి, మిగతా సగాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునే పద్ధతిని మహారాష్ట్ర అనుసరిస్తున్నది. ఈ పద్ధతిలో ప్రజావసరాలకు బోలెడు భూమి అందుబాటులోకి వస్తుంది. అలాకాకుండా మొత్తం భూముల్ని మల్టీపర్పస్ యూజ్ జోన్లుగా మార్చాల్సి వస్తే అనుసరించాల్సిన విధానంపై ఇదివరకటి కేసీఆర్ ప్రభుత్వం ఓ చట్టం తెచ్చింది. ఆ చట్టం ప్రకారం గతంలో ఆజమాబాద్ పారిశ్రామికవాడ భూములను రిజిస్ట్రేషన్ రేటు కంటే 100-200 శాతం ఎక్కువకు క్రమబద్ధీకరించి ఖజానాకు నిధులు సమకూర్చింది నాటి కేసీఆర్ ప్రభుత్వం. కానీ, కాం గ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న విధానం ఏకపక్షం గా పారిశ్రామికవేత్తలకు మేలు చేసేదిగా ఉన్న ది. రిజిస్ట్రేషన్ విలువలో కేవలం 30 శాతానికే అప్పనంగా అప్పగించేందుకు సర్కార్ హడావుడి చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారంలోనే దరఖాస్తుల సమర్ప ణ, అధికారుల పరిశీలనకు మరో వారం రోజు ల గడువు, ఆపై 45 రోజుల్లో



సర్కార్‌కు నిధు లు చెల్లించడం ద్వారా క్రమబద్ధీకరణ అంటూ తొందరపెడుతున్నది. వాస్తవానికి మార్కెట్ విలువ అధికంగా ఉన్న భూములను రిజిస్ట్రేష న్ రేటును పరిగణనలోకి తీసుకుని 30 శాతం చెల్లిస్తే చాలని చెప్పడం, అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్టు పందేరం చేయడం ఏమిటి? ఏ స్వలాభం ఆశించకుండానే సీఎం రేవంత్, ఆయన సర్కార్ ఇంతటి భూబాగోతానికి తెరతీసిందని నమ్మే అమాయకులు ఈ రాష్ట్రంలో ఎవరూ లేరు. ఈసరికే లోపల్లోపల భూముల పందేరం జరుగుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఈ భూముల్లో ఇప్పటికే చాలావరకు సీఎం సోదరులు, అనుయాయుల చేతుల్లోకి వెళ్లిపోయాయనే వాదన వినిపిస్తున్నది. ఈ తతంగమం తా జరిగిన తర్వాతే కొత్త పాలసీని తెచ్చారని అంటున్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు పరిధి లోపలి పరిశ్రమలను బయటికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చినట్టు ప్రభుత్వం చెప్తున్నది. కానీ, ఇప్పటికే మూతపడిన పరిశ్రమలను, సజావుగానే నడుస్తున్న పరిశ్రమలను ఒకేగాటన కట్టడం ఏమిటి? మరోవైపు భూములను క్రమబద్ధీకరించుకునేవారు ఔటర్ పరిధి వెలుపల కచ్చితంగా పరిశ్రమలను నెలకొల్పి, ఉపాధి కల్పించాలనే షరతు ఏదీ లేదు. ఇదంతా గమనిస్తుంటే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే తొందర తప్పితే, పెద్దగా ప్రజా ప్రయోజనమేదీ ఈ వ్యవహారంలో కనిపించడం లేదనేది నూటికినూరు శాతం వాస్తవం. ధనవంతులు తమ సంపదకు కేవలం ధర్మకర్తలుగా భావించుకోవాలని, పేదప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని గాంధీజీ చెప్పారు. సొంత ఆస్తి గురించే అంత జాగ్రత్త అవసరమైనప్పుడు ప్రజల ఆస్తి విషయంలో ప్రభుత్వం ఇంకెంత జాగ్రత్తగా ఉండాలి? ప్రభుత్వ భూములంటే ప్రజల ఉమ్మడి ఆస్తి. అడ్డగోలుగా అమ్మి, ప్రైవేట్ ట్యాక్స్‌లు వేసి కొల్లగొట్టడానికి అది ఎవరి జాగీరూ కాదు!

# రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

## సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్




కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 26 :** కమలాపురం మండల పరిధిలోని నల్లింగాయిపల్లి రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా రైతులకు సలహాలు సూచనలను అందించినారు అధిక దిగుబడి నిచ్చే మంచి నాణ్యమైన పంటలను పండించాలని తెలిపారు. ఏపీఎంఐపి స్కీం ద్వారా రైతులకు 90 శాతం సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలను మరియు స్ప్రింక్లర్లను 100% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీ రైతులకుఅందిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ ద్వారా అనేకమైన ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. రైతులు ప్రతి మూడు పంటలకు ఒకసారి మట్టి పరీక్షలను చేయించుకోవాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను లేదా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసి నాణ్యమైన పంటలు పండించాలని తెలిపారు. రసాయనక మందులు మరియు ఎరువులను తగ్గించి వాడాలని వీటి ద్వారా చీడపీడలు అధికమవుతాయిని సాగు ఖర్చు కూడా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు అకిషా, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం



కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 26 :** కమలాపురం క్రాస్ రోడ్డు నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం యందు 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి ఆయన విగ్రహానికి పూలమాల వేస్తూ నినాదాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమమందు న్యాయవాది జాతీయ అంబేద్కర్ సేవాగ్రహిత ఉదయ్ కిరణ్ ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ పాల్గొన్నారు. బాబా సాబ్ అంబేద్కర్ గారు రాసినటువంటి రాజ్యాంగాన్ని పూర్తిగా సమాజం నడవడిక నడుచుకుంటుంది నాటి నుండి నేటి వరకు బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఆధారితంగా న్యాయస్థానాలు అయితే నేమి ప్రభుత్వాలు అయితే నేమి రాజ్యాంగబద్ధమైన రాజకీయ నాయకులయితేనేమి మరి ఎందరికో ఈ రాజ్యాంగం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని బాబా సాహెబ్ అంబేద్కర్ రాబోవు తరాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ రాజ్యాంగాన్ని రచించడం జరిగినది మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా యావత్ ప్రపంచ దేశాలు కూడా బాబా అంబేద్కర్ గారి అభినందించాయి మన రాజ్యాంగ స్ఫూర్తిని బేస్ చేసుకుని ఇతర దేశాలు కూడా మన రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగాన్ని సూర్చుదాయకంగా తీసుకొని వారు కూడా రాజ్యాంగాన్ని రచించుకున్నారని కొనియాడడం జరిగినది ఈ రాజ్యాంగము రాబోవు తరం కూడా గుర్తుండిపోయే విధంగా ఈ రాజ్యాంగం ఆయన మేధస్సును గుర్తించి ఎన్నో అవార్డులు రావడం జరిగినది బాబా సాబ్ అంబేద్కర్ గారు ఒక మహనీయుడు అని చెప్పి చెప్పుకొంచు ఆయన ఆయన చేసిన రాజ్యాంగ పరమైన విధానాలు యావత్ ప్రపంచ దేశాలు కూడా కొనియాడుతున్నాయని చెప్పి పేర్కొనడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అల్ఫ్రెడ్, రాజేష్, రెడ్డయ్య, రమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరగాలంటే ప్రజల సహకారం అవసరం

## ఆత్మకూరు సీఐ సంతోష్



ఆత్మకూరు/ **కదిలించే వార్త/ నవంబర్ 26 :**గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళి మంగళవారం సాయంత్రం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రావడంతో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంలో ప్రజలకు కీలక సూచనలు జారీ చేస్తూ ఆత్మకూరు సీఐ సంతోష్ శాంతియుత వాతావరణం కోసమే అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికైనా పోలీసు అనుమతి అవసరమని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ గ్రామాల్లో అల్లర్లు, గొడవలు చోటుచేసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు పాల్పడినట్లయినా లేదా అనుమానాస్పద ఘటనలు గుర్తించినా వెంటనే డయల్ 100 కి లేదా స్థానిక స్టేషన్ కి సమాచారం అందించాల్సి ఉందన్నారు. సమాచారదారుల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని ఆయన భరోసా ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంలో తిరువగమనంలో రైతాంగ సంక్షేమం

## నిర్వహణ ఖర్చులను భరించలేక వ్యవస్థలని నిరుపయోగ పరుస్తున్న వైనం

## కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్వజం



పులివెందుల అర్బన్**కదిలించే వార్త/ నవంబర్ 26 :** 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రైతాంగ సంక్షేమం తిరుగమనంలో పయనిస్తోందని, కేవలం నిర్వహణ ఖర్చుల భారంతోనే వ్యవస్థలను నిరుపయోగంగా మారుస్తున్నారని కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మూడు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా బుధవారం నియోజవర్గ పరిధిలోని నల్లపురెడ్డి పల్లె, బ్రాహ్మణ పల్లె మరియు లింగాల పరిధిలోని అరటి పంటలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతాంగాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి ప్రయోజనకరంగా 600 మెట్రిక్ టన్నుల అరటి పంటను నిలువ చేసేందుకు కోల్డ్ స్టోరేజ్ ను 2024 లో వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రారంభోత్సవం నిర్వహించగా నేటి ప్రభుత్వం కేవలం కరెంటు చార్జీలను భరించలేక కోల్డ్ స్టోరేజ్ లను నిరుపయోగంగా మార్చడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అతివృష్టి మరియు అనావృష్టి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం అనేక విధాలుగా ఇబ్బందులు పడుతూ జరుగుతోందని వాస్తవంగా క్షేత్రస్థాయిలో అధిక మొత్తంలో రైతాంగం నష్టపోగా ప్రభుత్వం వాటి గణాంకాలను తగ్గించి చూపిస్తున్నప్పటికీ తగ్గించని మొత్తాలకు కూడా ఇన్పుట్ సబ్సిడీ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల రైతాంగ సోదరులు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం....



కణేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 26 :** ఇంటింటా అవగాహన కల్పిస్తున్న మండల కన్వీనర్ వన్నారెడ్డి.... కణేకల్ మండలం, రచ్చుమర్రి పంచాయితీ, ఆదిగానపల్లి గ్రామంలో, వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి, మాజీ మండలం కన్వీనర్ సుదర్శన్ . రచ్చుమర్రి పంచాయతీ సర్పంచ్ రుద్రముని . అంజినేయులు . తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు....

# మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ ఆపాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్




ధర్మవరం **కదిలించే వార్త/ నవంబర్ 26 :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటుచేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం: 590 తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలు మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాలలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రైవేటీకరణ ఆపాలి వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడం ద్వారా రూ.3,700 కోట్ల అభివృద్ధి ఖర్చు, ఏటా రూ.500 కోట్ల నిర్వహణావ్యయం ఆదా అవుతుందంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ విధానం దీర్ఘకాలికంగా రాష్ట్రానికి నష్టం కలిగిస్తుంది. సుమారు 60 ఏళ్లపాటు ప్రభుత్వ భూమి,వనరులు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లి, వారికి ఆదాయవనరులుగా మారతాయి. వైద్య విద్య పూర్తిగా వ్యాపారపరమవుతుంది. మేనేజ్మెంట్ కోటా ద్వారా ఇచ్చే 25% సీట్లు (375) ఒక్కో సీటుకు దాదాపు రూ.50 నుండి 60 లక్షల వరకు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ అధిక ఫీజు కారణంగా పేద, సామాన్య, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు పూర్తిగా దూరమవుతారు. ప్రైవేటు సంస్థల లాభాపేక్ష వల్ల వైద్య సేవల్లో నాణ్యత తగ్గడంతోపాటు, పేదవారికి ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారతాయి. పిపిపి విధానం కారణంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యు ఎస్ వర్గాలు సుమారు 55% వైద్య విద్య సీట్లను కోల్పోవడమే కాకుండా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రిజర్వేషన్ వర్తించేటువంటి 3,675 ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది.నాబార్డ్ నిధులను వినియోగించి నిర్మించే వైద్య విద్య కళాశాలలను పిపిపి విధానంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా కట్టబెట్టడంనీ ఉపసంహరించుకోవాలి. విద్య, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలో కొనసాగితేనే ప్రజలకు మేలు జరుగుతుంది, పేదల ఆరోగ్య సంరక్షణపట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా స్పందించి తక్షణమే జివో నెం. 590 రద్దు చేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్షిప్ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే ప్రక్రియను రద్దు చేయాలి. రాష్ట్రంలోని పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మేలుచేకూర్చేలా 10 నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలని ముఖ్యమంత్రి కి ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేస్తున్నాను.

# ఘనంగా76వ భారత రాజ్యాంగ దినోత్సవం...



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 26 :** కనేకల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వన్నారెడ్డి, వాల్మీకి రాష్ట్ర సాధికార సభ్యులు కలేకుర్తి సుదర్శన్. మండల తెలుగు యువత అధ్యక్షులు బాయినేని నవీన్ .సమక్షంలో జిల్లా ఎస్సీసెల్ నాయకులు హనకనహల్ అంజిబాబు. ఆధ్వర్యంలో కనేకల్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వన్నారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దేశ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని 1949 నవంబర్ 26వ తేదీన ముసాయిదా పత్రాలపై తొలి సంతకం చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగ ప్రతులను దేశానికి అందించారన్నారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు ఆనాటి నుంచి కల్పించారని తెలియజేశారు అన్ని వర్గాల వారు ఆ హక్కుల ద్వారా ఆర్థికంగా,రాజకీయంగా సామాజికంగా ఎదుగుతున్నారని అభిప్రాయపడ్డారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అణగారిన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. అన్ని వర్గాల వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర దళితులకు 18497 కోట్ల రూపాయలు వాళ్ళ అభివృద్ధికి కేటాయిస్తూ వాళ్ల సంక్షేమాన్ని కోరుకుంటూ అన్ని రకాలుగా అన్ని రంగాల్లోనూ వాళ్లను అగ్రగాములుగా చూస్తున్నారని అణగారిన వర్గాల పట్ల తెలుగుదేశం పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగమధు,తుంబిగనూరు వన్నూరుస్వామి , హనకనహాల్ డీలర్ మారెప్ప ,తెలుగు యువత నాయకులు వాల్మీకి వసంత్, శివరాజు, సంజయ్ నగర్ ప్రసాద్, ప్రకాష్, గోపులపురం నాగరాజు ఆలూరు గంగాధర్, ముక్కన్న,జక్కలవడికి గంగాధర్ దళితులుపాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ...



కణేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 26 :** కణేకల్ మండలం లొ కమీషనర్ మరియూ జిల్లా వ్యవసాయా అధికారుల ఆదేశాల మేరకు ఎరువులు దుకాణాల తనిఖీ నిమిత్తం ఫర్టిలైజర్ స్క్వాడ్ శ్రీ సత్యనారాయణ సహాయ వ్యవసాయా సంచాలకులు వారు తనిఖీ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా ఎరువుల దుకాణం దారులతో మాట్లాడుతూ ఎరువులు ను ముఖ్యంగ యూరియాను ఇతర ఇండస్ట్రీయల్ అవసరాల నిమిత్తం వినియోగించరాదు అని అదేవిధంగా ఎరువులను అనధికారకు తరలింపు చేయరాదని అక్రమ నిలువలను బ్లాక్ మార్కెటింగ్ అధిక ధరలకు అమ్మకాలు చేపట్టరాదని మరియు రైతులకు అవసరం లేని ఇతర ఎరువులను లింకు ద్వారా జతచేసి అమ్మరాదని ఎరువులను ఈపాస్ ద్వారా మాత్రమే రైతులకు విక్రయించాలని తెలియజేశారు ఇతనికిలో పలు దుకాణాలలో ఎరువుల రికార్డులు మరియు గోడౌన్ లోని స్టాక్ నిలవలను తనిఖీ చేయడం జరిగినది ఇ తనిఖీ లో నిబంధనల ఉలంగినచిన డీలర్ల పై ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు స్టాక్ మరియు అమాకాల, నిలవలలో తేడాలు ఉండడం వలన 30.69 మెట్రిక్ టన్నులు ఎరువులు 6.592 లక్ష ల విలువ చేసే ఎరువు లు అమ్మకాలు నిలుపుదల మరియు 2.49లక్షలు విలువ గల ఎరువు లను జాప్తు చేసి 6 కేస్ నమోదు చేయడం చేయడం జరిగింది. ఈ తనకిలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ పాల్గొనడం జరిగింది



# డాక్టర్ జ్యోతి భవన నిర్మాణం కోసం 10 వేలు విరాళం



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26 :** పులివెందుల పట్టణం జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం కోసం పట్టణం లోని ప్రముఖ జ్యోతి వైద్యాశాల వైద్యులు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ రణధీర్ రెడ్డి ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి బుధవారం వారి ఆసుపత్రి యందు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి వెల కట్టలేనివి అని సంస్థ సేవలు మరింత విస్తృతం కొరకు భవన సముదాయం పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరం కావున భవన నిర్మాణం కొరకు మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు పుట్టినరోజు, పెళ్లి, పెళ్లిరోజు లాంటి శుభ కార్యాలు, జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక లాంటి సందర్భాలు ఏవైనా విరాళాలు అందజేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైస్సార్సీపీ దూదేకుల విభాగం జిల్లా అధ్యక్షులు గా సుంకేసుల బాదుల్లా కు అవకాశం ఇవ్వాలి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26 :** పులివెందుల స్థానిక సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్నా దూదేకుల పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు వైస్సార్సీపీ నాయకులు సరితాల ఫకృద్దీన్ రాష్ట్రంలో దూదేకుల కు వైస్సార్సీపీ లో ప్రత్యేకంగా ఒక సెల్ ( విభాగం ) ఏర్పాటు చేసి గుర్తింపు నిచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కి ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి కి సంఘం తరుపున ధన్యవాదములు కడప జిల్లా వైస్సార్సీపీ దూదేకుల విభాగం అధ్యక్షులు గా కడప సుంకేసుల బాదుల్లా కు ఇవ్వాలని వైస్సార్సీపీ కి పత్రిక ముఖంగా సంఘం విజ్ఞప్తి చేస్తుంది బాదుల్లా గత 20 సం లనుండి దూదేకుల సంఘానికి ఎనలేని సేవ చేశారు అంతేకాకుండ వైస్సార్సీపీ కి 8 సం లనుండి కష్టపడి అన్ని నియోజకవర్గలలో పార్టీ కోసం పని చేస్తున్నాడు మావారి లో చైతన్యం నింపి వైస్సార్సీపీ వైపు మల్లెవిధంగా పని చేస్తున్నా బాదుల్లా కు కడప జిల్లా వైస్సార్సీపీ దూదేకుల విభాగం గా అధ్యక్షులు గా నియమించాలని వైస్సార్సీపీ జిల్లా పి రవీంద్రనాథ్ రెడ్డి కి ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నాము జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు గంగులు టైలర్ సంఘం అధ్యక్షుడు బాదుల్లా లింగాల నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది

## పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26 :** పులివెందులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పులివెందుల నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నాయకులతో కలిసి తిరుగుతున్నామని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో పర్యటించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యకలాపాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు లేనిపోని అపోహలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ లెక్కచేయదు అన్నారు. అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నామన్నారు.

# భారత రాజ్యాంగ శక్తివల్లే ప్రతి పౌరునికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం

## అంబేద్కర్ కు నివాళులర్పిస్తూ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీలు





పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26 :** ప్రపంచ దేశాలన్నిటికంటే అత్యంత శక్తివంతమైన భారత రాజ్యాంగం ద్వారానే భారతీయ పౌరులు, సమానత్వం, స్వేచ్ఛ, మరియు గౌరవాలను ఆస్వాదిస్తున్నారని పట్టణ ముస్లిం నాయకుడు నూరుల్లాహ్ పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైనార్టీ మత పెద్దలు అబుల్ కలాం మౌలానా మరియు అబ్దుల్లాహ్ మౌలానా ఇతర మైనార్టీ సోదరులతో కలిసి పాత ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక విప్లవాత్మక లిఖిత గ్రంథమని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితకాల పూర్తి సమయాన్ని తన మేధస్సును రాజ్యాంగ రచనకే కేటాయించారని తెలుపుతూ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు అబ్దుల్లాహ్ మౌలానా, అబ్దుల్ ఖుద్దూస్ మౌలానా, ముత్తవల్లీలు షంషీర్ ఖాన్, అబ్దుల్ హమీద్, హాఫీజ్ రజాఖ్,హాఫీజ్ హిదాయతుల్లా, వైసిపి పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ ఖాదర్ భాషా, పలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్య రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు జాకట దినేష్




కడప **కదిలించే వార్త/ నవంబర్ 26 :** ఏపీ రాష్ట్ర మాల మహానాడు స్టేట్ ప్రెసిడెంట్ జాకట విజయ్ శేఖర్ ఆదేశాల మేరకు కడప నగరంలో రాజ్యాంగ దినోత్సవాని బుధవారం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కడప జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజు, కడప జిల్లా యూత్ అధ్యక్షులు జాకెట దినేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన హక్కులు, బాధ్యతలు మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో మనందరి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. యువత రాజ్యాంగస్ఫూర్తిని ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలలో సమానత్వం న్యాయం స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ఒంటి రాజ్యాంగ విలువలు మరింత చేయాలని దీక్షతో కార్యక్రమంలో వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, యువత, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల బ్రతుకులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

## వైయస్ఆర్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గౌతంరెడ్డి




కడప **కదిలించే వార్త/ నవంబర్ 26 :** కార్మికుల బతుకులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వమని వైయస్సార్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు గౌతమి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగా కడపలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాల కంపెనీ యజమానులకు ఉపయోగపడతాయి కానీ కార్మికులకు కాదన్నారు. ఆ చట్టాల్లో ముఖ్యంగా ఒక కార్మికునికి బాధ కలిగిన లేక మరణించిన ఒక ప్రభుత్వ అధికారి కంపెనీలోకి పోయి వివరాలు సేకరించాలంటే ముందస్తుగా ఆ అధికారికి కంపెనీ యజమాని పర్మిషన్ ఇవ్వాలి అలాగే తోటి కార్మికులు ఏదైనా ధర్నా కానీ ఏదైనా సహాయం కానీ చేయడానికి వీలు లేదు. అలా చేస్తే ఫైన్ మొదటిసారి 50,000 రెండోసారి రెండు లక్షలు, మూడోసారి ఉద్యోగం నుంచి పర్మినెంట్గా తీసేసి విధంగా చట్టాలు వచ్చాయి. దీని ద్వారా కార్మికుల బ్రతుకులకు ఎలాంటి భద్రత లేదు. చట్టాలన్నీ యజమానుకు అనుకూలంగా ఉన్నాయి. కానీ కార్మికులకు కాదు ,29 పాత కార్మిక తీసివేసి కూటమి ప్రభుత్వం నాలుగు కొత్త చట్టాలను తీసివేసి ఈ కొత్త చట్టాలను తీసుకురావడంలో మర్మం ఏంటి ,430 కంపెనీలను కూటమి ప్రభుత్వం మూసివేసి కార్మికుల కడుపు కొడుతుంది, విశాఖ స్టీల్ ప్లాంట్ 42 డిపార్ట్మెంట్లుగా విడగొట్టి ప్రైవేట్ పరం చేస్తున్నారు అందుకు అనుగుణంగా కాంటాక్ట్ పద్ధతిలో కార్మికులు రిక్రూట్మెంట్ చేసుకుంటున్నారు. అనిల్ అంబానికి మిగతా ప్రవేట్ కంపెనీలకు కావాల్సినంత సహకారం అందిస్తున్నారు. కానీ విశాఖ ఉక్కు ఆ సహకారం మీరు ఎందుకు అందించలేదు. విశాఖపట్నం 3.5 టన్నుల నుండి 4.7 టన్నులకు ఉక్కు ఉత్పత్తి జరుగుతుంటే నష్టాలు వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కార్మికులకు కావలసిన కనీస వేతనాలను వైసిపి గవర్నమెంట్ పెంచిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూమిని 99 పైసలకు అమ్ముకుంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెచ్చిన కంపెనీలను మీరు తెచ్చినట్లు మల్లా శంకుస్థాపన చేసుకుంటున్నారు. అబద్ధాలకు కమిషన్లకు లంచాలకు అలవాటు పడ్డ ప్రభుత్వము ఎమ్మెల్యేలు కూడా అదే స్థాయిలో దిగజారిపోయారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే మీ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చేస్తారని ఎలాంటి పోరాటానికైనా కార్మికులుసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రాయల్ నాగరాజు జాషువా, చైతన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడవద్దు

## టిడిపి పోలీటి బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బీటెక్ రవి



కడప **కదిలించే వార్త/ నవంబర్ 26 :** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు పులివెందులలో రైతుల వద్ద డ్రామాలాడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ఆరోపించారు. బుధవారం ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు. ఈరోజు ముందుగానే అరటి రెండో మొలక తెగులు బారిన పడిన పొలాలను అవినాష్ రెడ్డి సెలెక్ట్ చేసి వాటిని రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ద్వారాచూపించడానికి డ్రామాలు ఆడాలని దీన్ని పులివెందుల రైతులందరూ గమనిస్తున్నారన్నారు. అరటి పంటకు ధర లేదని చెప్తున్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన షరతులు వలన భారత నుంచి ఎగుమతులు తగ్గాయని వాటి వలన అరటి ఎగుమతులు జరగలేదనేది జగన్మోహన్ రెడ్డికి తెలియదా డిసెంబర్ 15 నుంచి ఎగుమతులు జరుగుతాయని తరువాత రైతులందరికీ మేలు జరుగుతుందనేది అధికారులందరూ రైతులకు ముందుగానే చెప్పారు. జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా 13000 ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం సంవత్సరానికి అన్నదాత సుఖీభవ ద్వారా20000 ఇస్తుంది, డ్రిప్స్ పైపులకు 90శాతం సబ్సిడీస్తున్నాం పులివెందులలో ఎర్ర చెరువుకు నీళ్లు అందించింది కూటమి ప్రభుత్వం కాదా ఆ చెరువు ద్వారా అక్కడ ఉన్న రైతులు ఆనంద పడుతున్న తెలియదా రాయలసీమాలిని ప్రాజెక్టులన్ని త్వరలోనే పూర్తిచేసే చూపిస్తామని, 2028 కి పోలవరం పూర్తి చేసి చూపిస్తామని తెలిపారు.

# రాజ్యాంగ దినోత్సవం



కడప **కదిలించే వార్త/ నవంబర్ 26:** కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పాల్గొని నివాళులు అర్పించ డంతోపాటు రాజ్యాంగము గొప్పతనము, నైతిక విలువలు,నిరుపేదలకు న్యాయ సహాయం తదితర విషయాలను విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది.ఇంటర్మీడియట్ విద్య కడప జిల్లా డీవిఈవో టీఎన్. వెంకటేశ్వర్లు రాజ్యాంగ విలువలతోపాటు ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాల సాధించుట కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంకల్ప్ పథకం గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి జ్ఞానేశ్వరి, ఎన్ ఎస్ ఎస్ అధికారి రాజారావ్ ,సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, చంద్రమౌళి, అమృతరాజు, యోగేశ్వర్ రెడ్డి,పద్మావతి,సుజాత,రోజమ్మ,సుధాకర్ రాజ,లలితమ్మ, హరికృష్ణ తదితర అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తెస్తా..

## డిసిసి మాజీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 26:** ఏఐసి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల పదవుల ఎన్నుకోవడానికి ఏఐసీ నుంచి అబ్జర్వర్ కడపకు రావడం జరిగిందని మాజీ డిసిసి అధ్యక్షులు గుండ్లగుంట శ్రీరాములు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాము కడప జిల్లాలో 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఏనులేని సేవలు అందించాము. అలాగే గతంలో డిసిసి అధ్యక్షులుగా కొనసాగాన్నన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరల తమ సేవలు గుర్తించి తమకు అవకాశం ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేదానికి ఏఐసి పరిశీలకు వినతి పత్రం ఇచ్చామన్నారు. జిల్లాలో బీసీ వర్గం ఎక్కువ ఉన్నందున అందరినీ కలుపుకునే మనస్తత్వం కలవాలని తాను బీసీ వర్గానికి చెందిన వాని కాబట్టి అందరూ సహకరించారని మరల అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకులు కార్యకర్తలు అందరూ నన్ను ప్రోత్సహించడం మరలా నువ్వే అధ్యక్షులుగా ఉండాలని కోరడం దీనిపై కడప జిల్లాకు వచ్చిన ఏఐసీసీ పరిశీలకు చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇంత గుర్తింపు ఉందని అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేదానికి చాయ శక్తుల పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 26:** చింతకొమ్మదిన్నె మండలం రింగ్ రోడ్డు సర్కిల్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ సెల్ డిజె సుధాకర్ బాబు ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం నియోజకవర్గం ఇన్చార్జి నరేన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి 76 సంవత్సరాలయింది. రాజ్యాంగం రెండు సంవత్సరాల పదకొండు నెలలో 23 రోజులు పట్టింది ఆయన రాసిన రాజ్యాంగం యావత్తు ఈరోజు దేశమంతా ఒక తాటిపై ఒక ఐక్యంగా నడిపించే దారి చూపించిన ఆ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది. ఈ కూటమి ప్రభుత్వం దళితులకు దళితుల మీద దాడులు తెగబడుతూ చాలా చోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల కూలచడము పిఠాపురంలో దళితులను బహిరంగంగా ఊరు నుంచి వెలవేయడం కనీసం మంచినీళ్ల ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు ఇవ్వకుండా దళితులందరినీ సంఘ బహిష్కరణ చేసింది సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో జరిగిందన్నారు. కనీసం ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతున్న దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఆంధ్రప్రదేశ్లో రెడ్ బుక్ రాజ్యాంగంనడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కూడా ప్రభాకర్ రెడ్డి మండల బూత్ కన్వీనర్ గుత్తి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి మండల ఉపాధ్యక్షులు గజ్జల సుధాకర్ రెడ్డి, భాష, అట్లూరు సుబ్బరాయుడు, లారెన్స్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చనిపోయిన కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన

## కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వైవి. సుదర్శన్ రెడ్డి....



కడప **కదిలించే వార్త/ నవంబర్ 26:** కడప జిల్లా ఆర్ఎస్ కొండాపురం గ్రామానికి చెందిన సోమల రామమోహన్ రెడ్డి అనే కౌలు రైతుకు ఎకరా సొంత పొలం కూడా లేకపోగా ఏడు ఎకరాల పొలాన్ని గత కొన్నిఏళ్లుగా కౌలుకు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ గత మూడు సంవత్సరాల నుంచి దిగుబడి సరిగా రాక అప్పులు చేసి అప్పుల బాధలను భరించలేక సోమవారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి. సుదర్శన్ రెడ్డి కలిసి వివరాలు అడిగి తెలుసుకోగా గత మూడు సంవత్సరాల నుంచి దిగుబడి సరిగా రాక దాదాపు పది లక్షల రూపాయల అప్పు అయినందువలన దిక్కుతోచని పరిస్థితిలో ఉరి వేసుకొని మరణించాడని కుటుంబ సభ్యులు వాపోయారు.ఈ అప్పుల బాధ భరించలేక చనిపోయిన ఆ కుటుంబాన్ని తక్షణం అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ కుటుంబ సభ్యులను ఆదుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని మరణించిన రామ్మోహన్ రెడ్డి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పివై వి సుదర్శన్ రెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం. జయంతు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం.

## ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పోతుల నాగరాజు









పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26 :** పులివెందుల స్థానిక మహిళా డిగ్రీ కళాశాల నందు భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగ చైతన్య దీపిక సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక రాజకీయ ఆర్థిక న్యాయాలను పొందాలంటే భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వం నిజమైన రాజ్యాంగ స్ఫూర్తితో అమలు చేయాలని కోరారు. దేశంలో సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కావడం చాలా బాధాకరం అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు రాజకీయ చైతన్యం ఆర్థిక స్వావలంబన సామాజిక న్యాయం పైన అవగాహన కలిగి ఉండి భవిష్యత్తు భారత పౌరులుగా రూపుదిద్దాలని దేశం గర్వపడేలా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, బడుగు బలహీన వర్గాల కోసం భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కాపాడుకోవాలని మహిళలకు 33% రిజర్వేషన్ వెనుకబడిన వర్గాలకు 46 శాతం రిజర్వేషన్ అమలుకు,కల్పనకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవము ఒక పవిత్రమైన దినం గా , జాతీయ లా దినోత్సవం రాజ్యాంగం దినోత్సవం గా రూపుదిద్దుకున్న విధానాన్ని విద్యార్థులకు వివరించారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకుని కృషి చేయడం ద్వారా ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఇండియన్ పోలీస్ సర్వీస్ రూకు ఎంపిక కావచ్చని తద్వారా దేశానికి సేవలు అందించవచ్చు అని తెలిపారు భారత రాజ్యాంగ చైతన్య దీపిక కన్వీనర్ దేరంగుల ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని ప్రవేశిక భారతీయుల ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతుత్వం, లౌకిక వాదం, గణతంత్ర రాజ్యం గా మనకు మనమే రచించుకొని మనకు మనమే సమర్పించుకున్నాం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం గా మనకు అందించారాని తెలిపారు.భారతపౌరులకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పొందడంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలంటే మన రాజ్యాంగం మనం తెలుసుకుందాం స్ఫూర్తి ఒక్కటే మార్గమని సూచించారు, భారత రాజ్యాంగాన్ని అమలు చేసే వ్యవస్థలు వ్యక్తులు రాజ్యాంగం స్ఫూర్తిని ప్రస్ఫుటంగా ప్రతిబింబించేలా కృషి చేయాలన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణలో సుప్రీమ్ కోర్టు రక్షణ వలయం లా పనిచేస్తుందని ప్రస్తుతం విద్యార్థులు న్యాయవిద్య, న్యాయ వ్యవస్థ, భారత రాజ్యాంగం పైన పటిష్టమైన అవగాహన కలిగి ఉండి, ప్రాథమిక విధులను నిర్వహించాలని, భారత దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉన్నదని ప్రపంచ దేశాలు గర్వపడేలా కృషి చేయాలని తెలిపారు.రిజర్వేషన్ పరిరక్షణ సమితి కడప జిల్లా అధ్యక్షులు దేరంగుల ప్రశాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఫలాలను అందుకోవడం ప్రతి పౌరుని యొక్క హక్కు మరియు బాధ్యతని గుర్తు చేశారు ఆధ్యాత్మిక చైతన్యకారుడు శ్రీ పలగాని శివనాథ్ యాదవ్ రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించే అవకాశాలను ఉపాధి మార్గాలను యువత అందిపుచ్చుకొని మంచి పౌరులుగా రూపొందాలని కోరారు.మహిళా డిగ్రీ కాలేజ్ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు రాజ్యాంగము కల్పించిన అవకాశాలు అందుపుచ్చుకొని ఉన్నత అవకాశాలను పొందడం ద్వారా మంచి కుటుంబాన్ని రూపొందించవచ్చని తెలియజేశారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లెక్చరర్ హేమలత మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ లిఖిత మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి రూపొందించడానికి ముందు బ్రిటిషర్స్ పరిపాలనను అంతమొందించి మనం మన కోసం రాసుకున్న రాజ్యాంగాన్ని అమలు చేసుకోవడం జరుగుతున్నదని వివరించారు తదనంతరం. పులివెందుల నియోజకవర్గం లోని డిగ్రీ కాలేజీ విద్యార్థులకు మన రాజ్యాంగం మనం తెలుసుకుందాం పోటీ పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 50 మంది విద్యార్థులకు పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.మన రాజ్యాంగం మనం తెలుసుకున్న మొదటి బహుమతిగా ప్రశంస పత్రము 10,000 రూపాయలను, రెండవ బహుమతిగా 7000 రూపాయలు ప్రశంస పత్రము,మూడో బహుమతి 5000 రూపాయలు మరియు ప్రశంసా పత్రము తదుపరి 10 ర్యాంకులు సాధించిన వారికి ఒక్కొక్కరికి 2000 రూపాయలు చొప్పున మరియు ప్రశంస పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ చైతన్య దీపిక కో కన్వీనర్లు విజయభాస్కర్,గంగరాజు నాగలింగము సోమలూరు రాజా సుధీకర్ రామాంజనేయులు, జయ కుమార్ జయరాజు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## – పారిశ్రామిక సేవల బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.

# శ్రీసిటీకి ఇద్దరు ప్రత్యేక అధికారుల నియామకం.





శ్రీసిటీ **కదిలించే వార్త/ నవంబర్ 26:** పరిశ్రమలకు అనుకూల వాతావరణం, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మరియు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, సేవలు అన్ని ఒకే చోట అందించే 'వన్-స్టాప్ అడ్మినిస్ట్రేషన్' అమల్లోకి వచ్చింది.తిరుపతిలోని జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి వి. జయంత్ కుమార్ను శ్రీసిటీ ఫెసిలిటేషన్ ఆఫీసర్గా నియమించారు. పరిశ్రమల అనుమతులు, ప్రోత్సాహకాల ప్రక్రియలు, వ్యాపార సంస్కరణల అమలు వంటి కీలక సేవల కోసం ఆయన పనిచేయనున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం శ్రీసిటీలో ఆయన ప్రత్యక్షంగా అందుబాటులో ఉంటారు. పరిశ్రమల శాఖ, శ్రీసిటీ యాజమాన్యం, కంపెనీల మధ్య ప్రధాన అనుసంధాన అధికారిగా వ్యవహరిస్తారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ఫిర్యాదుల పరిష్కారం, సమన్వయంతో పాటు సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సహకారం అందిస్తారు. పరిశ్రమలకు అవసరమైన సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందేలా చేస్తారు.అలాగే ప్రాజెక్టు ఇంజనీర్ (సివిల్) సుగుణను శ్రీసిటీ ఐలా అధికారిగా నియమించారు. భవన అనుమతుల ఆన్లైన్ ప్రాసెసింగ్, ప్రాపర్టీ టాక్స్ నిర్వహణ, వివిధ శాఖలతో సమన్వయం ద్వారా ఆన్లైన్ సేవల పరిష్కారం తదితర విధులను ఆమె నిర్వహిస్తారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మార్గదర్శకాల మేరకు సేవలను పారదర్శకంగా, సమయానుకూలంగా, సమర్థవంతంగా అందించడానికి కృషి చేస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వాన్ని ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'వన్-స్టాప్ అడ్మినిస్ట్రేషన్' అమలు చేసినందుకు సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ కి, పరిశ్రమలు, వాణిజ్యం %ఢ% ఆహార శుద్ధి మంత్రి టి.జి.భరత్ కు, మరియు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక అధికారులను నియామకం వల్ల అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని, విభాగాల మధ్య సమన్వయం మెరుగవుతుందని, పరిశ్రమలకు మరింత సహకారం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య ముఖ్యమంత్రి దార్శనిక పాలనకు, రాష్ట్రం అమలు చేస్తున్న 'ఈజ్ అండ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సూత్రానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు.ముఖ్యమంత్రి వ్యవహార శైలి, పరిశ్రమల అభివృద్ధిపై ఆయన చిత్తశుద్ధి గురించి ప్రస్తావించిన డా. సన్నారెడ్డి, గతంలో పలు పర్యాయాలు శ్రీసిటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు, పరిశ్రమలను ప్రోత్సహిస్తూ ఆయన తీసుకున్న పలు నిర్ణయాలను గుర్తుచేశారు. కెలాగ్స్ కంపెనీలో మహిళలకు నైట్ షిఫ్ట్లో పని చేసేందుకు అనుమతి, ప్రతినిధుల విజ్ఞప్తిపై ప్రత్యేక అగ్నిమాపక కేంద్రం మంజూరు, డీఎస్పీ స్థాయిలో హైటెక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, శ్రీసిటీ అభివృద్ధి కోసం ఐలా అధికారాలను విస్తరించడం వంటి వేగవంతమైన, మార్గదర్శక నిర్ణయాలు ముఖ్యమంత్రి దార్శనిక, పరిశ్రమల అనుకూల పాలనకు నిదర్శనాలని ఆయన పేర్కొన్నారు. విశాఖ సదస్సు 2025లో రాష్ట్రానికి వచ్చిన అంతర్జాతీయ గుర్తింపు, పెద్దఎత్తున పెట్టుబడుల ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దూరదృష్టి, నాయకత్వానికి ప్రతీకగా అభివర్ణించిన డా. సన్నారెడ్డి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడిదారుల అనుకూల వాతావరణాన్ని మరింత బలపరిచిందని అభిప్రాయపడ్డారు.

# సాంకేతిక సహాయంతో యువకుడిని రక్షించిన పోలీసులు





ఆత్మకూరు/ **కదిలించే వార్త/ నవంబర్ 26:** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన మందపల్లి బాస్కర్ కుమారుడు మందపల్లి వినయ్ (25) ఇంట్లో "చనిపోతా" అని చెప్పి బయటకు వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో యువకుడి జాడ తెలియలేదు.విషయం ఆత్మకూరు పోలీసు స్టేషన్ అధికారికి తెలియగానే పోలీసులు వెంటనే చర్యలు ప్రారంభించారు. వరంగల్ సమాచార సాంకేతిక విభాగం సహాయంతో వినయ్ సామాజిక మాధ్యమ వివరాల ఆధారంగా ఆధునిక సాంకేతికత ఉపయోగించి అతని ఉన్నచోటును గుర్తించారు. తరువాత ఆత్మకూరు పోలీసు కానిస్టేబుల్ కె. శ్రీనివాస్ అక్కడికి వెళ్లి వినయ్ను సురక్షితంగా తీసుకువచ్చారు. తరువాత వినయ్ను పోలీసు స్టేషన్కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం అతన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్ టి యు ఏపీ ఆధ్వర్యంలో

# 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## ఘనంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం





పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** పులివెందుల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నతపాఠశాలలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ అంగడి నాగేంద్ర సౌజన్యంతో, సీనియర్ నాయకులు, ఎస్ టి యు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బండి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం శుభ సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల లోని 9,10 వ తరగతుల విద్యార్థులకు రాజ్యాంగ విలువలు పరిరక్షణ మరియు దేశ యువత భాగస్వామ్యం అనే అంశం మీద వక్తృత్వపు పోటీలు ఎలక్షన్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర రావు , రామానాయుడు , విశ్రాంత ఉపాధ్యాయులు కేసీవీ సుబ్బారెడ్డి లు హాజరయ్యారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ బహుమతి పి. సలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, పులివెందుల ద్వితీయ బహుమతి పి. అసిఫా జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ పాఠశాల,తృతీయ బహుమతి పి. నాగతేజేశ్వర రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహోబిలాపురం విజేతలకు మేమంటోలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెడల్ ప్రశంసా పత్రం కన్సోలేషన్ బహుమతులు దీనభందు ఆశ్రమం నిర్వాహకులు మానవతా మూర్తి జనార్దన్ రెడ్డి తో బహుమతుల ప్రధానం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మైనారిటీ కన్వినర్ పి. సనాఉల్లా,గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏసీ గంగిరెడ్డి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గుజ్జల కృష్ణారెడ్డి ,సి రాజశేఖర్ రెడ్డి మరియు, ఎస్ టి యు పులివెందుల మండల శాఖ బాధ్యులు రమణారెడ్డి, కే మధుసూదన్ రెడ్డి, వి నాగరాజు, జిల్లా కార్యదర్శి గుజ్జల మల్లేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏ శ్రీధర్ రావు జిల్లా మైనారిటీ కమిటీ కన్వీనర్ పి ఆలీబాబా,జిల్లా కౌన్సిలర్ సోమా సుబ్బిరెడ్డి, దీనభందు ఆశ్రమం నిర్వాహకులు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# చెరువు గట్ట పర్యవేక్షిస్తున్న హెచ్ఎల్సి అధికారులు...





కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** కనేకల్ చెరువు దగ్గర గంగలపురం పోవు బ్రిడ్జి కింద పిల్లర్ నీటి ప్రవాహానికి పడిపోయినది. తహసిల్దార్ కనేకల్ మరియు సంఘటన స్థలాన్ని పరిశీలించి హెచ్ ఎల్ సి అధికారులతో మాట్లాడటం జరిగినది. అలాగే పిల్లర్ పడిపోయినందున రెవెన్యూ శాఖ వారు మరియు పోలీస్ సిబ్బంది కలసి బ్రిడ్జి పైన రాకపోకలు నిలిపివేయడమైనది. దయచేసి ప్రజలు గమనించవలసిందిగ కోరడమైనది...

## శ్రీ ఎదురు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

# కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి.



వేంపల్లి. **కదిలించే వార్త/ నవంబర్ 26:** కడప జిల్లా ,పులివెందుల నియోజకవర్గం ,వేంపల్లి మండలం పాములూరు గ్రామంలో బుధవారం శ్రీ ఎదురు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ,నూతన ధ్వజస్తంభ విమాన కలశం ,పోతురాజు, బలిపీఠం ప్రతిష్టల కార్యక్రమం శాస్త్రోక్తంగా ,వైభవంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార పద్ధతి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,ఐచర్ రమణ ,నామా వినయ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారతీయుల ఆత్మ గ్రామాల్లో ఉంటుందని మహాత్మా గాంధీ అన్నారని చెప్పారు .అటువంటి గ్రామ సీమలను గ్రామ దేవతలు రక్షిస్తుంటారని మన సంస్కృతి చెపుతుంది. అటువంటి గ్రామదేవతలలో ప్రముఖమైన దేవత గంగమ్మ తల్లి .అటువంటి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను శాస్త్రోక్తంగా పాములూరు గ్రామ ప్రజలు ,భక్తులు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద నాగసుబ్బారెడ్డి , చిన్ననాగ సుబ్బారెడ్డి , మధు ప్రభాకర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, ప్రతిష్ కుమార్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన చెక్కభజన కార్యక్రమం భక్తులను అలరించింది.

# అరటి రైతులపై జగన్ పర్యటన ఒక నాటకం.

## పులివెందుల తెలుగుదేశం ఇంచార్జ్ బిటెక్ రవి



పులివెందుల **కదిలించే వార్త/ నవంబర్ 26:** పులివెందుల పర్యటనలో వైయస్ జగన్ మోహన్ రెడ్డిచెప్పేవిన్నీ అబద్ధాలే వాళ్ళ పార్టీకి సంబంధించిన అరటి తోటలోకి పోయి అవాస్తవాలు మాట్లాడుతున్నాడు .అరటికి ఇప్పుడిప్పుడే ధర పెరుగుతుంది .వైసీపీ హయాంలో ఆదర్శ రైతు అని చెప్పుకునే నలుపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన బలరాం రెడ్డి అనే వాళ్ళ ఊర్లోనే ఈ రోజు అరటి ధర మొదటి గెల 9 వేలకు పైగా ధర పలుకుతుంది రెండో గెల 7 వేలకు పైగా ధర మార్కెట్లో పలుకుతుంది. పులివెందుల ఎమ్మెల్యే అరటి వెయ్యి ,రెండు,వేలు మాత్రమే ఉంది అని మాట్లాడుతున్నాడు కావాలంటే ఆ ఆదర్శ రైతునే అడుగు ని ప్రక్కనే ఉన్నాడు . వైసీపీ హయాంలో ఎన్నడూ అరటి ధర 30,35 వేలు పోలేదు ఆయన చెప్పిన ధరల స్థిరీకరణ నిధి కూడా అమలు చేయలేదు .అని తీవ్ర స్థాయిలో బిటెక్ రవి ధ్వజమెత్తారు.

## మంత్రి నారా లోకేష్ తో కడప

# పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి

## వేముల మండల అభివృద్ధికి సహకరించండి



పులివెందుల అర్బన్**కదిలించే వార్త/ నవంబర్ 26:**విద్య మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కడప పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి కలవడం జరిగింది. పులివెందుల నియోజకవర్గం లోని తన సొంత మండలమైన వేముల మండల అభివృద్ధికి సంబంధించి పలు విషయాల మీద నారా లోకేష్ బాబు తో చర్చించడం జరిగింది. వాటిలో భాగంగా జూనియర్ కాలేజీ మరియు ఐటిఐ కాలేజీలో సౌకర్యాలు అభివృద్ధి కావాల్సినటువంటి విషయాల మీద అదేవిధంగా వెటర్నటి హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించిన విషయాల మీద చర్చించడం జరిగింది. అదేవిధంగా వేముల మండలంలో పలు గ్రామాలలో అత్యధికంగా ముస్లింలు ఉన్నారు. కాబట్టి వారికి న్యాయం చేసే విధంగా వేముల మండలం ముస్లిం సోదరుల కోరిక మేరకు షాది ఖానా నిర్మించి ఇవ్వవలసిందిగా కోరడమైనది లోకేష్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వానికి కొంతమంది అధికారులు చెడ్డ పేరు తేస్తున్నారని చెప్పడంతో లోకేష్ బాబు సంబంధిత అధికారుల పై విచారణ జరిపి సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

# కొంగనపల్లి వివాహ వేడుకల్లో వైయస్ జగన్

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం పట్టణంలోని రోటరీ పురం సమీపంలో ఉన్న వాసవి ఫంక్షన్ హాల్ లో బుధవారం కుంగనపల్లె మురళీమోహన్, సుభద్ర ఏకైక కుమారుడు సాయి కిరణ్, పూల చంద్ర, ప్రభావతి ల కుమార్తె వనిత వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం వివాహ వేడుకలకు హాజరైన వారితో జగన్మోహన్ రెడ్డి మమేకమై అక్కడికి వచ్చిన వారితో ముచ్చటించారు. ఈ వివాహ వేడుకల్లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎస్ మనోహర్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలుర హాకీ జాతీయ జట్టుకు పులివెందుల క్రీడాకారుడు



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర హాకీ జట్టుకు పులివెందుల కు చెందిన సి. జగన్ మోహన్ ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా చంద్రగిరి లో ఈ నెల 22 నుండి 25 వరకు జరిగిన స్టేట్ హాకీ ఛాంపియన్షిప్ లో కడప డిస్ట్రిక్ట్ తరుపున పులివెందుల నుండి సి జగన్ మోహన్ పాల్గొని ప్రతిభ చూపి విన్నర్ గా నిలిచారు అక్కడ జరిగిన పోటీలలో అద్భుతమైన ఆటను కనపరచి సి.జగన్ మోహన్ , నేషనల్స్ కు ఎంపికయ్యారు. డిసెంబర్ 22 నుండి 27 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో జరగబోయే నేషనల్ హాకీ పోటీలల్లో పాల్గొన నున్నారు. ప్రతిభ చూపిన జగన్ మోహన్ ను శ్రీ స్వామి వివేకానంద స్కూల్ డైరెక్టర్, ఎన్. సాయి చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్, సి. వెంకట రమణ రెడ్డి, పి.ఈ.టి. గణేష్ మరియు సిబ్బంది అభినందించారు.

# కొంగనపల్లి వివాహ రిసెప్షన్ వేడుకల్లో వైసిపి శ్రేణులు

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ నందు మంగళవారం రాత్రి కొంగనపల్లి సాయి కిరణ్, వినీతల, వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వివాహ రిసెప్షన్ వేడుకలకు కొంగనపల్లి మురళి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ సింగల్ విండో ఈశ్వరయ్య, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్ లు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనది దీవెనలు అందించారు. అనంతరం కొంగనపల్లి కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ చంద్రమౌళి, లక్ష్మి భార్గవి, కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్, వైసిపి నాయకులు సంపత్, చంద్రమౌళి, తోటం శెట్టి హరి, సికే వెంకట్ నాథ్ రెడ్డి, దేరంగుల చంద్రమౌళి మాజీ కౌన్సిలర్ తుపాకీ వెంకటరమణ ఎస్టి నాయకుడు మోటార్ రాజా గుడ్ల సంపత్తు కొంగనపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకారం లో ఎమ్మెల్సీ



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** మంగళగిరి లోని ఏ పి ఐ ఐ సి కార్యాలయంలో బుధవారం ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏ పి ఐ ఐ సి) డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వాటిలో భాగంగా పలువురు టిడిపి ప్రముఖులతో నాయకులతో కలిసి పలు విషయాలను ముచ్చటిస్తూ, ప్రమాణ స్వీకార వేడుకలలో ఆనందంగా గడిపారు అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన జల్లిపల్లి గణేష్



కూడేరు ,**కదిలించే వార్త/ నవంబర్ 26:** కూడేరు మండలం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు జల్లిపల్లి గణేష్ బుధవారం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి , వైఎస్సార్ సీపి రాష్ట్ర అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యార్థుల పక్షాన నిలిచి వారి సమస్యలపై పోరాటాలు చేయాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు గణేష్ తెలిపారు.

# వేంపల్లెలో ఘనంగా జడ్పీటీసీ పుట్టిన రోజు వేడుకలు




వేంపల్లె**కదిలించే వార్త/ నవంబర్ 26:** వేంపల్లెలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జడ్పిటిసి రవికుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని ఎంపిటిసి పద్మా రాజ్ కుమార్, జయ లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో వైసీపీ ఎంపిటిసిలు, నాయకులు కేక్ కట్ చేశారు. ఉమ మండలాధ్యక్షురాలు మెహతాబ్ కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే స్థానిక రాజీవ్ నగర్ లో ఉన్న అమ్మ అనాథ ఆశ్రమంలో కూడ వైసిపి నేతలు కేక్ కట్ చేసి, వృద్ధులను అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు పద్మా రాజ్ కుమార్, హబిబుల్లా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ భాషా, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, భారతి, వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, గణేష్ లతో పాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన అధికారులు



వేంపల్లె ..**కదిలించే వార్త/ నవంబర్ 26:** స్థానిక షాదీఖానా సమీపంలో వేస్తున్న రోడ్డు పనులకు అధికారులు భూమి పూజ చేశారు. బుధవారం సిమెంట్ రోడ్డు పనులను చేపట్టారు. ఈ నేపథ్యంలో పంచాయతీ రాజ్ డిఇ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డిలు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ టిటిడి, షాదీఖానాలకు వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో జడ్పీ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు చేస్తున్నట్లు చెప్పారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కోరారు. సిమెంట్ రోడ్డు వేయడం వలన పులివెందుల - కడప బైపాస్ రోడ్డుకు లింకుగా ఉంటుందని చెప్పారు. రోడ్డు పూర్తి అయిన తర్వాత నీటితో క్యూరింగ్ కూడ బాగా చేయాలని కాంట్రాక్టర్ ను సూచించారు. పనులు జరిగే సమయంలో పర్యవేక్షణ అనేది ఉంటుందని తెలిపారు. నాణ్యతలో లోపాలు ఉంటే బిల్లులు మంజూరు కావాని చెప్పారు. పనులు పూర్తి అయితే ఇంకా ప్రజలకు సమస్య తీరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనువాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ ఎం శివమునెమ్మ కృషి ప్రసంశనీయం




వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 26:** వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి హెచ్ఎం శివ మునెమ్మ కృషి ప్రసంశనీయమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న హెచ్ఎం పల్లె.శివ మునెమ్మ పదవీ విరమణ సందర్భంగా సన్మాన సభను పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు హజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా రంగంలో హిందీ ఉపాధ్యాయురాలుగా హెచ్ఎం గా 42 సంవత్సరాలు పాటు పని చేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చి దిద్దడం జరిగిందని కొనియాడారు. విద్యార్థులు కూడ చదువు నేర్పిన గురువులను గౌరవించాలని కోరారు. విద్యా రంగానికి చేసిన సేవలు మరపురానివని చెప్పారు. ఒక మహిళ అయినప్పటికీ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు అందరిని సమన్వయ చేసుకొని విద్యార్థులకు విద్యా బోధన సకాలంలో పూర్తి చేయించడంలో సఫలం కావడం గర్వకారణం అన్నారు. రిటైర్డ్ తర్వాత శేష జీవితాన్ని సమాజ శ్రేయస్సు కొసం వినియోగించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు. అనంతరం సన్మాన గ్రహిత శివ మునెమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతోనే అందరి మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఉపాధ్యాయులకు సలహాలు ఇవ్వడంతో పాటు వారి సలహాలు కూడ తీసుకొని విద్యార్థులు విద్యా బోధన చేయడం జరిగిందని చెప్పారు. ఆయా పాఠశాలల్లో పని చేసినప్పుడు ఉపాధ్యాయుల సహకారం ఉండడంతో ఎలాంటి ఒడుదుడుగులు లేకుండా పని చేయడం జరిగిందని చెప్పారు. తనకు చిన్న వయస్సులోనే ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం పొందడం వలన ఎంతో మంది విద్యార్థులను మంచి ఉన్నత స్థాయికి వచ్చేందుకు తీర్చి దిద్దడం జరిగిందని చెప్పారు. తన వద్ద చదువు కొన్న విద్యార్థులు ఆయా రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. 42 సంవత్సరాలు పాటు విద్య బోధన చేసిన హెచ్ఎం శివ మునెమ్మ పదవి విరమణ చేయడం ఒక పక్క సంతోషంగా ఉన్న మరో పక్క బాధగా ఉందని పలువురు ఉపాధ్యాయులు చెప్పారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్న హెచ్ఎం శివ మునెమ్మను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ - 2 స్టాలిన్ ఐజాక్, హెచ్ఎంలు రాజశేఖర్, చంద్ర మోహన్ రెడ్డి, రవికుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, ఎస్టీయు నాయకుడు నరసింహారెడ్డి, ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్ చేతన్ రెడ్డి, రిటైర్డ్ ఎంఇఓ వీరారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ధర్మారెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు, హెచ్ఎం కుటుంబ సభ్యులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అరటి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- : నార్పల మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామ పరిధిలో అరటి పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..





అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 26:** అరటి రైతులను ఆదుకునేందుకు చర్యలు తగిన తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నార్పల మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామ పరిధిలో అరటి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా గ్రామ పరిధిలో రైతు హరీష్ తోటలో రెండవ క్రాప్ అరటిని, అనంతరం రైతు ముత్యాలు తోటలో మొదటి క్రాప్ అరటిపంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకు సోకే సిగతోక డిసీజ్ తగ్గించడానికి ఏమైనా నివారణ చర్యలు ఉన్నాయా, అరటి మొక్కలను ఎప్పుడు నాటాలి, ఫ్రూట్ కేర్ యాక్టివిటీ చేపట్టారా, ఒక ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుంది, ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, తదితర వివరాలను రైతులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పంటలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాల వారీగా షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, రైతులకు సిగతోక డిసీజ్, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అరటిపంటలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీలను బాగా చేయగలగాలన్నారు. రాబోయే కాలంలో అరటి నాణ్యత పెరగడానికి ఏం చేయాలి అనేది ప్రణాళిక రూపొందించాలన్నారు. ఒకటే పంటను పదేపదే సాగు చేయడం ద్వారా ఇబ్బందులు వస్తాయని, పంట మార్పిడి చేయాలని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు కూడా ఇందుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలోని 200 గ్రామాల పరిధిలో ఎంపిక చేసిన రైతుల పొలాల్లో పంట నమూనా ప్రకారం డెమోన్‌స్ట్రేషన్ చేయాలని, ఇందులో రైతులందరూ పాల్గొనేలా చూడాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా తీసుకునే పంటకు 6 రూపాయలు, ఎగుమతి చేసే పంటకు ఎనిమిది రూపాయలు చెల్లించాలని కంపెనీలతో మాట్లాడడం జరిగిందని, ట్రేడర్స్, ఎగుమతి దారులతో వచ్చే రెండు రోజుల్లోగా మరోసారి మాట్లాడుతామన్నారు. రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రెండవ పంటలో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరగా, ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ఏపీడి ధనంజయ, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, తహసీల్దార్ అరుణకుమారి, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించిన ౨ ప్రిన్సిపల్



నర్సంపేట: ఆత్మకూర్/ **కదిలించే వార్త/ నవంబర్ 26:** గవర్నమెంట్ జూనియర్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్) నర్సంపేటలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. విద్యార్థుల్లో రాజ్యాంగ ప్రాముఖ్యత, దాని విలువలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సంపత్ కుమార్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "రాజ్యాంగం ప్రతి భారత పౌరుడి జీవన మార్గదర్శి. దాన్ని చదవడం ప్రతి ఒక్కరి బాధ్యత. రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలను వినియోగించుకొని వాటిని సమాజ సేవకూ, అభివృద్ధికీ వినియోగించాలి," అని సూచించారు.

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శనిగరపు సురేందర్

మాట్లాడుతూ, రాజ్యాంగం మన దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య బలానికి మూలస్తంభమని తెలిపారు. యువత రాజ్యాంగాన్ని ఆచరణలో పెట్టినప్పుడే దేశం ముందుకు సాగుతుందని చెప్పారు.అధ్యాపక బృందం రాజ్యాంగ చరిత్ర, దీని రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర, ప్రజాస్వామ్య విలువల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్కేయూలో బీఈడీ కళాశాలకు రెగ్యులర్ ప్రొఫెసర్ ను ప్రిన్సిపాల్ గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తోంది..

## ఇదే మాదిరిగా యూనివర్సిటీలో ఉన్నటువంటి ఇంజనీరింగ్, ఫార్మసి కళాశాలకు కూడా రెగ్యులర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ను ప్రిన్సిపాల్ గా నియమించాలి



అనంతపురం, ఎస్కేయూ, **కదిలించే వార్త/ నవంబర్ 26:** ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన మాట్లాడుతూ.... ఎస్కేయూ నందు విద్యా ప్రమాణాలను బలపర్చడంలో, శిక్షణా వ్యవస్థను పారదర్శకంగా నిలబెట్టడంలో ఈ చర్య ఒక ముఖ్యమైన ముందడుగు అని మేము భావిస్తున్నాం. ఇదే విధంగా యూనివర్సిటీకి చెందిన ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలల్లో కూడా వెంటనే రెగ్యులర్ యూనివర్సిటీ ప్రొఫెసర్లను ప్రిన్సిపల్స్‌గా నియమించాలని డిమాండ్ చేస్తుంది. నాణ్యమైన అకడమిక్ పరిపాలన, విద్యార్థుల ప్రయోజనాలు, పారదర్శక వ్యవస్థ కోసం ఇది అత్యంత అవసరం. ఇన్నాళ్లుగా బీఈడీ కళాశాలలో స్థిరమైన పరిపాలన లేకపోవడం వల్ల విద్యార్థుల అకడమిక్ అవసరాలు, కళాశాల అభివృద్ధి, నాణ్యత ఆధారిత శిక్షణ వంటి అంశాలు ప్రభావితమయ్యాయి. రెగ్యులర్ ప్రొఫెసర్ను ప్రిన్సిపాల్‌గా నియమించడం ద్వారా ఈ లోటులను భర్తీ చేసే అవకాశం లభించింది. విద్యా రంగంలో అనుభవం ఉన్న అకడమిక్ నాయకత్వం రావడం విద్యార్థులకు కూడా నమ్మకాన్ని పెంచుతుంది. ఎప్పటిలాగే విశ్వవిద్యాలయంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం, పారదర్శక పరిపాలన నెలకొనడం, విద్యార్థుల హక్కులు కాపాడబడడం కోసం పోరాడుతుంది. ఈ నిర్ణయం ఆ దిశగా ఒక సానుకూల సంకేతంగా నిలుస్తుందని మేము ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా ఉపాధ్యక్షుడు భీమేష్, యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు రవి కుమార్, నాయకులు ఖాసీం, కృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి సంతకం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 26:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గ పర్యటనలో భాగంగా లక్ష్మీ ప్రసన్న నిర్వహిస్తున్నటువంటి కోటి సంతకాల సేకరణ పుస్తకంలో జగన్మోహన్ రెడ్డి సంతకం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ మరియు పేద విద్యార్థుల సంక్షేమం కోసం మహా సంకల్పంతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకొని కొన్నింటిని పూర్తి చేయగా మరికొన్ని నిర్మాణ దశలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం వాటిని ప్రైవేటు పరం చేసి తమ అనునాయులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రైవేటీకరణ పేరుతో కూటమి ప్రభుత్వ ఆలోచనలు దుర్మార్గమని వీటిని వ్యతిరేకించే అవసరం ఎంతైనా ఉన్నదని వాటిలో భాగంగానే కోటి సంతకాల కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించడం జరిగిందని తెలియజేశారు.

# రైతన్నా.. మీకోసం వారోత్సవాలు






అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 26:** వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్నా.. మీకోసం వారోత్సవాలను గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో, పామిడి మండలం కాలాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. అందులో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు అండగా నిలవడం, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కార్యక్రమాలు అమలు చేయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతుల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశామన్నారు. అనంతరం పామిడి మండలం పొగలూరు గ్రామంలో లవనూరు హరిప్రసాద్ రెడ్డి క్షేత్రంలో వేరుశనగ పంట యొక్క సిసి ప్రయోగానికి జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు హాజరయ్యారు.

# సంవిధాన దినోత్సవం- 2025 ‘సంవిధానం, సహకారం” అనే అంశంతో



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 26:** 2025 నవంబర్ 26న అనంతపురము జిల్లా సహకార కార్యాలయంలో సంవిధాన దినోత్సవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహకార అధికారి శ్రీమతి అరుణ కుమారి ఈ. ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సహకార సంఘాలకు భారత రాజ్యాంగంలో లభించిన హక్కులు మరియు పరిరక్షణలను ప్రత్యేకంగా హైలైట్ చేశారు. ముఖ్యంగా అనుచ్ఛేదం 19(1): సహకార సంఘాలను స్థాపించే హక్కు ఒక ప్రాథమిక హక్కుగా రాజ్యాంగం గుర్తించింది. అనుచ్ఛేదం 43: సహకార సంఘాలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం రాష్ట్రం యొక్క విధిగా పేర్కొన్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, రాజ్యాంగ ప్రమాణ వాక్యాన్ని సామూహికంగా పఠించారు. అలాగే శ్రీ భాస్కర్, వ్యాపార నిర్వహణ అధికారి ఆయన సిబ్బందితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాజ్యాంగ విలువలను గుర్తు చేస్తూ, సహకార వ్యవస్థ బలోపేతానికి సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ విజయవంతంగా ముగిసింది.

## భారత దేశ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా..




అమరావతి, **కదిలించే వార్త/ నవంబర్ 26:** అమరావతిలోని శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు,గౌరవ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, సహచర మంత్రివర్గ సభ్యులతో కలిసి గౌరవ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక,వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయగా,ఉరవకొండ నియోజకవర్గం నుండి ఎంపికైన కౌకుంట్ల గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి లోకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపిక ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 26:** రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ద్వారా పలు పాఠశాలల్లో వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించగా అందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన 15 మంది ఎంపిక కాగా వారికి నేటి బుధవారం జిల్లా కలెక్టరేట్ నందు కలెక్టర్ ఛాంబర్ నందు సదరు విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ మోమెంటోలు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదరు విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు అమూల్యమైన సూచనలు చేశారు. పలువురు విద్యార్థులను భారత రాజ్యాంగంపై కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు వారు ఎంతో చక్కగా సమాధానం ఇచ్చారు. వారు మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం వారు అందరూ కలెక్టర్ గారితో గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం కలెక్టరేట్ లోని పలు విభాగాలను, 150 సం. పాత రికార్డులను భద్రపరచిన గదిని పిల్లలకు చూయించి అవగాహన కల్పించగా జిల్లా రెవెన్యూ అధికారి మలోలా గారు పిల్లలు వారి తల్లితండ్రులతో కలిసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద రావు, ఏపీసి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలలో పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 26:** జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు అన్నింటినీ నెలలో పూర్తి అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ప్రాజెక్ట్ అప్రైసల్ కం సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు డ్రెయిన్లు మౌలిక సదుపాయాల కల్పన కొరకు ఆమోదించబడిన గ్రామాలలో అభివృద్ధి పనులు చేయుటకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జోడించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం 84 ఆమోదించబడిన పనులలో పెండింగ్ ఉన్న 24 పనులను నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనుల పనులకు సంబంధించిన బిల్లులను జిల్లా పరిషత్ నకు పంపాలని, సీఈఓ జిల్లా పరిషత్ బిల్లులను అప్లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎంఏజెవై కార్యక్రమం కింద ఎంపికైన గ్రామాలలో పెండింగ్ డ్రైన్ ల నిర్మాణం డిసెంబర్ 15 నాటికి పూర్తి కావాలని అన్నారు. సంబంధిత ఎంపీడీవోలు అభివృద్ధి పనులను గ్రౌండింగ్ చేసి పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెండవ దశలో జిల్లాలో 2025 -26 ఆర్థిక సంవత్సరానికి కణేకల్ మండలం గరుడచేడు గ్రామ పంచాయతీ మీనహళ్లి గ్రామం, పెద్దవడుగూరు మండలం పెనకలపాడు గ్రామ పంచాయతీ కొండూరు గ్రామం ఎంపికైంది అని, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జిల్లా పరిషత్, ఎస్.ఈ పిఆర్ సుబ్బారాయుడు, సంబంధిత మండల ఎంపిడిఓలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే

### భూమిరెడ్డి వ్యాఖ్యలు అసత్యాలు
### జగన్ రైతు సమస్యల కోసం పర్యటిస్తున్నారు
### వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇస్మాయిల్.



కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 26:** అరటి తోటలను పరిశీలించి రైతుల సమస్యలపై మాట్లాడిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలకు, ఆపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేసిన ఆరోపణలకు వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఇస్మాయిల్ రీకౌంటర్ ఇచ్చారు, కమలాపురంలో విలేకరుల సమావేశంలో ఇస్మాయిల్ మాట్లాడుతూ జగన్ పరిశీలించిన రైతుల వేదన అసలు నిజం, తోటల్లోనే మాగిపోతున్న అరటి గెలలు చూసి రైతుల బాధను అర్థం చేసుకున్నారు, కానీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వాస్తవాలను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోపణలు చేయడం దురదృష్టకరం అన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలోనే పులివెందులలో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సమగ్ర అరటి కోల్డ్ స్టోరేజ్ నిర్మించబడింది, రైతుల కోసం చేసిన పని అది ఇప్పుడు 18 నెలలు గడిచినా కూటమి ప్రభుత్వం ఓ కోల్డ్ స్టోరేజ్ కూడా నడపలేకపోతే దానికి జగన్ దే బాధ్యత ఎలా అవుతుందన్నారు, జగన్ రైతుల కోసం చేసిన మద్దతు, పథకాలు, సబ్సిడీలను ప్రజలు చూశారు, భూమిరెడ్డి విసిరే సవాళ్లు రాజకీయ స్టంట్లు మాత్రమే, గతంలో రైతులు నిలబెట్టిన జగన్‌ను విమర్శించే ముందు, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఏమి చేసింది అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి అని ఎద్దేవా చేశారు, కూటమి ప్రభుత్వం పదిలో ఒక్క మేలు చేయకపోయినా, విమర్శలే చేస్తోంది, రైతు కోసం క్షేత్రస్థాయిలో నిలబడుతోంది జగనే, పులివెందుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలతో జగన్ ఉన్నారే తప్ప, రాజకీయాల్లో నిందల ద్వారా సమస్యలు పరిష్కారం కావు అని, రైతులకు రాష్ట్ర ప్రజలకు చెప్పిన విధంగా అభివృద్ధి చేసి పథకాలు అందించాలని తెలిపారు..

## ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండ.

### కొత్తచెరువు ముతవల్లి లకు గౌరవ వేతనాల ఆర్థిక చెక్కును అందజేసిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్త చెరువు, **కదిలించే వార్త/ నవంబర్ 26:** ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తచెరువు మండలంలోని మసీదులో పనిచేస్తున్న మత పెద్దలు 4గురు ముతవల్లిలకు మూడు లక్షల అరవై వేల రూపాయల గౌరవ వేతనం చెక్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మసీదులో పనిచేస్తున్న మతవల్లిలకు గౌరవేతనం పెంచిందని గుర్తు చేశారు మైనార్టీలంతా కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ముస్లిం మైనార్టీలు చెందిన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్. ఓ ప్లాంట్లు అన్నీ పనిచేసేలా సత్వరమే చర్యలు చేపట్టాలి

### సంక్షేమ శాఖలు లక్ష్యాల మేరకు అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పని చేయాలి
### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 26:** సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్. ఓ ప్లాంట్లు అన్నీ పనిచేసేలా సత్వరమే చర్యలు తీసుకోవాలనీ విద్యా శాఖ అధికారులను,సంక్షేమ శాఖలు లక్ష్యాల మేరకు అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సంక్షేమ మరియు విద్యా శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా శాఖ, సమగ్ర శిక్ష అధికారులు బడిఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు చాలా వరకు భర్తీ అయ్యాయని ఇంకనూ ఖాళీ ఉన్న వాటికి కలెక్టర్ సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని, సదరు వివరాలను రాష్ట్ర విద్యా శాఖకు పంపామని తెలిపారు. డీఈఓ మరియు సమగ్ర శిక్ష ఎపిసి సమన్వయంతో ఎంఈఓల సమీక్ష కలసి చేయాలని, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉన్న వాటిని టికెట్ రైజ్ చేసి సంబంధిత ఏజెన్సీ రిపేరు చేసేలా, వారు స్పందించకుంటే నిధులు వారికి కట్ చేసి, గ్రామ పంచాయతీ సమన్వయంతో పనిచేసేలా చర్యలు సత్వరమే తీసుకోవాలని, పాఠశాలల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. స్కూల్ సేఫ్టీ ఆడిట్ చేసిన మేరకు ఎక్కువ మరమత్తులు కలిగిన, శిథిలావస్థలో ఉన్న పాఠశాల గదుల్లో పిల్లలకు బోధన చేయరాదని, ఆ మేరకు ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, ఎక్కడైనా నూతనంగా మరుగుదొడ్లు అవసరమున్నట్లు గుర్తిస్తే ఆర్ డబ్ల్యుఎస్ సమన్వయంతో ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల్లో నోట్ పుస్తకం నందు టీచర్ చెప్పే అంశాలు తప్పకుండా నోట్ చేసేలా చూడాలని తెలుపగా దానికి పిల్లలలో మంచి స్పందన ఉందని, విద్యా స్థాయి మెరుగుదల ఉందని అధికారులు తెలిపారు.



పాఠశాలల్లో, కేజీబీవీ లలో, సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగ సమయం ఎక్కువగా ఉండేలా చూడాలని తద్వారా విజ్ఞానం పెరుగుతుందని, పర్యవేక్షణ, సమీక్ష ఉండాలని తెలిపారు. గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగం తక్కువ ఉందని దృష్టి సారించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని డయేరియా వంటి వాటికి తావివ్వరదని, మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ ఉండేలా చూడాలని, వంట గదులను శుచిగా ఉంచాలని, మెనూ మేరకు ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నుండి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుగాలి తండాల్లోని ఎస్టీలకు ఆధార్, రేషన్ కార్డు తదితర కార్డులు అర్హత మేరకు పొంది ఉన్నారా అని ఒక హ్యాబిటేషన్ నందు సర్వే చేయాలని సూచించిన మేరకు అధికారులు సమగ్రంగా సమాచారం సేకరించాలని ఆదేశించారు. సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి మాజీ సైనికుల పట్టాలకు సంబంధించి 163 ప్రతిపాదనలు నెలాఖరు నాటికి రెవెన్యూ శాఖ సిద్ధం చేయాలని, డిసెంబర్ 15 నాటికి అన్ని అనుమతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన భారత రాజ్యాంగం మహోన్నతమైనది

### రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి.. రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ పేద ప్రజలకు తమ సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
### కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సంవిధాన్ దివస్ నిర్వహణ..




అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 26:** ప్రపంచంలో కెల్లా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒకరూ నడుచుకోవాలని, సదరు మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ బాధ్యతగా పేద ప్రజలకు తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినాన్ని ఘనంగా ఈ సంవత్సరం హమారా సంవిధాన్... హమారా స్వాభిమాన్ థీమ్ తో నిర్వహించాలన్న సూచనల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, జిల్లా అధికారులు, తదితరులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక మేరకు జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. పలుమార్లు మేథోమథనం అనంతరం రాజ్యాంగం రూపొందిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. నేడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రతిజ్ఞ చేయడం జరుగుతోందని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజాలాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ప్రజాసేవలో రాజ్యాంగ స్ఫూర్తిగా పనితీరు ఉండాలని, పేద ప్రజల అభ్యున్నతికి వారి సంక్షేమానికి అభివృద్ధికి మనసా వాచా కర్మణా బాధ్యతగా అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక దినాన్ని మన జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో లాభదాయకమైన పంటలు సాగు చేయండి

### పంట మార్పిడితో అధిక దిగుబడులు
### కాలానికి అనుగుణంగా పంటల సాగు చేయాలి.
### బుక్కపట్నం లో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి




బుక్క పట్నం,**కదిలించే వార్త/ నవంబర్ 26:** వ్యవసాయంలో లాభదాయకమైన పంటలు సాగు చేసి అదిక ఆదాయాన్ని పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు సూచించారు. బుక్కపట్నంలో మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. గతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో అందరిని ద్వారా కృష్ణాజిల్లాలు తీసుకురావడంతో అన్ని చెరువులు జలకళలాడుతున్నాయని పేర్కొన్నారు. నీళ్లు ఉన్నప్పటికీ పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వ్యవసాయం భారంగా మారడం వల్ల రైతులు పంటల సాగుకు ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాబోయే ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు ఐదు సూత్రాలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు ఇందులో నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ ,ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై రైతుల్లో కల్పించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతు సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి 20వేల ను అన్నదాత సుఖీభవ సాయం కింద ఇప్పటికే రెండు విడుదలగా ఒకొక్క రైతుకు రూ 14వేలు ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులు కాలానికి తగ్గట్టుగా డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. వ్యవసాయంలో భారీగా ఖర్చులు తగ్గించుకునేందుకు ఆదాయాన్ని పెంపొందించుకునేలా నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రతి రైతు పాడి పశువులు కోళ్ల పరిశ్రమ పొట్టేళ్ల పెంపకం వంటి జీవనోపాదులను పెంపొందించుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేయాలని సంకల్పంతో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రెండు విడుదలగా రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి 14000 చొప్పున నిధులు జమ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో అన్ని చెరువులకు కృష్ణ జలాలు అందించి రైతే రాజు చేయాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాము నాయక్ మండల వ్యవసాయ అధికారి నటరాజ్, మండల ప్రజా ప్రతినిధులు చెన్నకృష్ణ , యశోద ,శ్రీనివాసులు ,మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి, గంగాధర్,బాలు, దాసరి శ్రీనివాసులు , మంజు, వెంకట సుబ్బారెడ్డి వెంకటనారాయణ రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పెద్దరాసు నాగభూషణం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

బుక్కపట్నంలో బుధవారం మృతి చెందిన పేదరాసు నాగభూషణం కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. పేదరాసు నాగభూషణం భౌతికయానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పేదరాసు నాగభూషణం మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కృష్ణా జలాలతో బంగారు పంటలు పండించుకోవాలనీ రైతున్నలకు పిలుపు

### రాయలసీమ రైతాంగానికి హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు గొప్ప వరం
### ఎడారి ప్రాంతమైన రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం.
### బుక్కపట్నం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.
### బుక్కపట్నం చెరువు జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




బుక్కపట్నం, **కదిలించే వార్త/ నవంబర్ 26:** రైతులు బంగారు పంటలు పండించాలనే ఉద్దేశంతో వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు పూర్తిగా నిండి మరువ పారుతున్న సందర్భంగా బుధవారం బుక్కపట్నం చౌడేశ్వరి దేవాలయం వద్ద బుక్క పట్నం చెరువు లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన జల హారతి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలు అందించాలనే ఉద్దేశ్యంతో నాడు నందమూరి తారకరామారావు శ్రీకారం చుడితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని ఆచరణలోకి తీసుకు వచ్చారని కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సుమారు 35 సార్లు కరువు వచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. మారుమూల వెనుకబడిన ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చి సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు పోతున్నాడని తెలిపారు. బుక్కపట్నం చెరువు నీటి సామర్థ్యం 0.5 టీఎంసీ లతో జలకళ ఉందన్నారు. ఈ చెరువు కింద ప్రత్యక్షంగా 3వేల ఎకరాలు మరో 10వేల ఎకరాలు పరోక్షంగా ఆయకట్టు సాగులోకి వస్తోందని తెలిపారు. మాల్యాల ముచ్చుమర్రి నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాకు 25 టీఎంసీలు కృష్ణా జిల్లాలో వస్తున్నాయని అందులో 13 టీఎంసీ లు సత్యసాయి జిల్లా కు లభిస్తునాయని తెలిపారు. కృష్ణా జలాలు ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ బుక్కపట్నం చెరువు మారాల , చెర్లోపల్లి రిజర్వాయర్ తోపాటు 15 చెరువులు నింపామని అన్నారు. కృష్ణా జలాలు తో రైతులు బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని చెరువులను కృష్ణాజిల్లాలతో నింపుతామని తెలిపారు బుక్కపట్నం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీపీఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని బాబా శతజయంతి వేడుకలకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. గతంలో నీటి యుద్ధాలు చూశామని ముఖ్యమంత్రీ చంద్రబాబు ప్రభుత్వం రాకతో ప్రస్తుతం రాయలసీమలోభూగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో అలాంటి పరిస్థితులు మారాయని గుర్తు చేశారు. రైతులు మంచి ఆరుతడి పంటలు వేసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందేల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు . భవిష్యత్తులో బుక్కపట్నం చెరువును పర్యాటక రంగంగా తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతో చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టి కొండవైపున దేవాలయానికి రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అనంతరం బుక్కపట్నం చెరువు నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా స్ల్యూయిజ్ గేట్ ఎత్తి ఆయకట్టుకు కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి , గంగాధర్ , టిడిపి జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ ,ఒలిపి శ్రీనివాసులు ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, బుక్కపట్నం సింగల్ విండో అధ్యక్షులు చెన్న కృష్ణ , టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ యశోద రాయుడు , లావణ్య , బాలు వెంకటనారాయణ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు,మంజు , టీడీపీ ,బిజెపి ,జనసేన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

